సూర్య
www.suryaa.com

ప్రజ్ఞా

suryaapragna71@gmail.com
బుధవారం 17 ఏప్రిల్ 2024
పేజీలు 12

ఇంటర్మీడియట్ తర్వాత విద్యావకాశాలు

(3లో)

తెలంగాణా జాగ్రఫీ (10లో)

ఎకానమి (11లో)

APPSC/TSPSC
గ్రూప్-I,II

ఇక్ష్వాకులు (క్రీస్తుశకం 225-300)

పోటీ పరీక్షల ప్రత్యేకం

ప్రాచీన ఆంధ్ర దేశాన్ని పాలించిన అతి పురాతనమయిన వారు ఇక్ష్వాకులు. క్రీస్తుశకం మూడవ శతాబ్దిలో వీరు నాగార్జున కొండ వద్ద గల విజయపురి కేంద్రంగా డెబ్బది సంవత్సరాల పైచిలుకు పరిపాలన చేసారు. ఇక్ష్వాకులు ఉత్తరాన కల అయోధ్య నుండి వచ్చిన క్షత్రియులు. ఇక్ష్వాకులు బ్రాహ్మణులు కాదు, క్షత్రియులు. శ్రీరాముడి వారశీకులు. ఒకసారి పరీక్షలో ఇలా అడిగారు "ఈ క్రింది వారిలో ఎవరు తమని తాము శ్రీరాముడి సంతతి" అని చెప్పకొని దక్షిణ భారతదేశాన్ని పాలించారు? దీనికి జవాబు ఇక్ష్వాకులు. ఇక్ష్వాకుల అధికార చిహ్నం సింహం. వీరు రఘువంశీయులయిన క్షత్రియులు. ఇక్ష్వాకులు క్షత్రియులే అని చెప్పినది ఆర్.జి. బండార్కర్.

ఇక్ష్వాకులు శాతవాహనుల వద్ద మహా తలవరులుగా నాగార్జున కొండ పరిసర ప్రాంతాలలో పాలించేవారు. మహతల వరులు అనగా అప్పట్లోసేనాధిపతులు. అయితే శాతవాహనుల చివరి పాలకులలో ఒకడైన మూడో పులోమావి బలహీనతను దృష్టిలో పెట్టుకొని ఇక్ష్వాక వంశానికి చెందిన వాశిష్టపుత్ర ఛాంతమాలుడు తిరుగుబాటు చేసి స్వతంత్ర రాజ్యాన్ని స్థాపించుకున్నాడు. ఇక్కడ నేను మీకో విషయం చెప్పాలి. మహతలవర లోని తలారి అనే పదమే మన తెలుగు బాషకు ప్రాచీన భాష హోదా రావడానికి కారణం అయినది.

అలానే 'ధర్మామృతం' అనే కన్నడ గ్రంథం ప్రకారం ఇక్ష్వాకులు క్రీస్తు పూర్వాన్నే దక్షిణ కోసలం మీదుగా (బీహార్) ఆంధ్రదేశానికి వచ్చారు. ఇక్ష్వాకుల రాజధాని అని అడిగితే విజయపురి అని ఆన్సర్ చేయండి. ఈ విజయపురి అనే పట్టణం శ్రీ పర్వతం అనే పర్వతం పై ఉన్నది. అంతకుమునుపు శ్రీపర్వతాన్ని దక్షిణాది బుద్ధ గయ అన్నారు. ఎందుకంటే సాక్షాత్తు బుద్ధుడే దక్షిణాదికి వచ్చి నాగార్జున కొండ వద్ద గల శ్రీపర్వతంపై ఏడు దినాలు తపస్సు చేస్తున్నపుడు స్థానికుడైన నాగరాజు 'నాగ ముచలిందుడు' తన ఏడు పడగలతో బుద్ధుడిని చలి నుండి ఎండ నుండి రక్షణ కల్పించాడు. కనుకనే నాగార్జున కొండను దక్షిణాది బుద్ధగయ అన్నారు. అంతేకాదు నాగార్జున కొండపై ఆచార్య నాగార్జునుడు నివసించాడు. ఇతనికి శాతవాహన యజ్ఞశ్రీ శాతకర్ణి పారావతా విహారాన్ని నిర్మించి ఇచ్చాడు. బుద్ధుడుది పవిత్రత, నాగార్జునుడి నివాశికత ఈ రెండూ కలిసి నాగార్జున కొండను శ్రీపర్వతం అని గౌరవ సూచకంగా పిలవడం ప్రారంభమయినది. ఈ శ్రీపర్వతంపై వెలసిన విజయపురి నగరం ఇక్ష్వాకుల రాజధానిగా వెలుగొందింది. కనుకనే ఇక్ష్వాకులు శ్రీపర్వతీయులుగా, శ్రీపర్వతీయాంధ్రులుగా పిలువబడినారు. ఇలా ఇక్ష్వాకులను పిలిచినది పురాణాల సాహిత్యం.

ఇక్ష్వాకుల భాష ప్రాకృతం. దీనిని వీరు శాతవాహనుల నుండి గ్రహించినారు. అసలు నిజానికి ఇక్ష్వాకులు శాతవాహనుల నుండి నాలుగు అంశాలను గ్రహించారు. మెయిన్స్ ఎగ్జామ్ దృష్ట్యా ఇవి కూడా ముఖ్యమయినవే. అవి....

1. ప్రాకృత భాష : బేసికల్‌గా ఇక్ష్వాకులు ఉత్తరాదివారు. మూడవ శతాబ్దికే (ఎ.డి) ఉత్తరాన సంస్కృతం దుమ్మురేపుతోంది. అలాంటి నార్త్ నుండి వచ్చిన ఇక్ష్వాకులు దక్షిణాదికి దగ్గరగా ఉండటానికి ఇక్కడి ప్రాకృతాన్ని అధికార భాషగా తమ ప్రభువులయిన శాతవాహనుల నుండి గ్రహించారు.

2. తల్లిపేర్లు : ఇక్ష్వాకులు శాతవాహనుల నుండి గ్రహించిన రెండో గ్రహింపు తల్లిపేర్లు. భారతదేశ మొత్తంలో తల్లిపేర్లను తమ పేర్ల ముందు పెట్టుకొని పాలించడం జరిగింది శాతవాహనులు. దీనినే అంటే ఈ సంప్రదాయాన్ని ఇక్ష్వాకులు కూడా గ్రహించారు. దీనికి ఉదాహరణే ఇక్ష్వాక రాజ్యస్థాపకుడు ఛాంతమాలుడు తన తల్లి వాశిష్ట పేరును మాతృ సంజ్ఞగా ఉంచుకోవడం జరిగింది. కనుక ఇతని పూర్తి పేరు వాశిష్టపుత్ర



ఛాంతమాలుడు లేదా శాంతమాలుడు లేదా క్షాంతమాలుడు. ఇతని భార్య మాధరీదేవి. కనుక ఇక్ష్వాకులలో రెండో పాలకుడు మాధురీ పుత్ర వీర పురుష దత్త.

3. బౌద్ధం : శాతవాహనుల రాణులు బౌద్ధాన్ని ఆదరించారు. అయితే శాతవాహనుల అధికార మతం మాత్రం వైదికమే. అయితే ఇక్ష్వాకుల అధికార మతం వైదికమే బౌద్ధం కాదు (ఇది గుర్తుంచుకోండి). అయితే ఇక్ష్వాకుల కాలంలో బాగా బాగా ప్రజాదరణ పొందిన మతం మాస్‌గా జనాలకెక్కిన మతం మాత్రం బౌద్ధం. ఇంకొక మాట ఏమిటనగా ఇక్ష్వాకులల్లో రెండో రాజయిన వీరపురుషదత్తుడి కాలంలో బౌద్ధం రాజాదరణ పొందింది. ఒకసారి పరీక్షలో ఇలా అడిగారు – 'ఈ క్రింది దక్కన్ పాలకులలో బౌద్ధంలో రాజాధరణ కలిగించినది?' అని అడిగారు. దీనికి జవాబు ఇక్ష్వాకులు. అలాగని ఇక్ష్వాక రాజులందరూ బౌద్ధులు కాదు. ఒక్క వీర పురుష దత్తుడే బౌద్ధ మతాభిమాని. ఇతని కాలంలో బౌద్ధాన్ని రాణులు, సామంతులు, సామాన్య ప్రజానీకం అందరూ అభివృద్ధి చేసారు.

అంటే శాతవాహనుల కాలంలో రాణులకి – సామాన్య ప్రజలకి మాత్రమే పరిమితమయిన బౌద్ధాన్ని తీసుకున్న ఇక్ష్వాకులు దానికి రాజమాత హోదా కల్పించినారు.

4. సింహం : శాతవాహనుల అధికార చిహ్నం పంజా ఎత్తిన సింహం. కాగా ఇక్ష్వాకుల అధికార చిహ్నం కూడా సింహమే. కాకపోతే పంజా ఎత్తిన సింహం కాదు.

ఇక్ష్వాక రాజులు - వారి గురించిన శాసనాలు :

1. వాశిష్ట పుత్ర శాంతమూలుడు : ఇతని గురించి తెలియపరిచే ప్రాకృత భాష శాసనాలు ఇవి. 1 రెంటాల శాసనం (2) దాచేపల్లి శాసనం.

ఈ రెండు శాసనాలు వాశిష్ట పుత్ర శాంతమూలుడని ఇక్ష్వాక రాజ్యస్థాపకుడు అంటున్నాయి.

2. మాధురీపుత్ర వీరపురుషదత్త :

ఇక్ష్వాక వంశంలోని రెండో పాలకుడయిన ఇతని గురించిన శాసనాలు 1) నాగార్జున కొండ శాసనం, 2) జగ్గయ్యపేట శాసనం (3) ఉప్పుగుండూరు శాసనం (నెల్లూరు) 4) అల్లూరు శాసనం (నెల్లూరు).

3. ఎహుబల శాంతమూలుడు :

మూడవ పాలకుడయిన ఇతని శాసనాలు గురించి మరియు నాలుగవ పాలకుడైన రుద్ర పురుషదత్తుడి గురించి మనకు తెలిపే శాసనాలు నాగార్జున కొండ, గురజాల వద్ద దొరికిన శాసనాలు.

ఇక్ష్వాకులు : వైదికం

ఇక్ష్వాకుల అధికార మతం అని అడిగితే వైదికం అని ఆన్సర్ చేయండి. అయితే ఇక్ష్వాకులు నలుగురు పాలకులలో ఒక్కరే బౌద్ధం. మొదటి పాలకుడయిన వాశిష్ట పుత్ర శాంతమాలుడు, రుద్రపురుష దత్తుడులు వైదికులే. అంతదాకా ఎందుకమ్మ రెండో పాలకుడయిన వీర పురుషదత్తుడు తొలత వైదికుడే. కాని అతని భార్యలు చటిశ్రీ, బాపిశ్రీల వల్ల మరియు మేనత్తలయిన శాంతిశ్రీ (ఛాంతిసిరి), హర్మశ్రీ (హమ్మసిరి) ల ప్రభావం వల్ల వీరపురుష దత్తుడు తీసుకున్నాడు బౌద్ధం. ఈ బౌద్ధం పేరు అపరమహ వినశైలీయ. (ఇది బాగా బాగా గుర్తుంచుకోండి). ఇంకా, మొదటి వాడయిన వాశిష్టపుత్ర శాంతమాలుడు రాజసూయ యజ్ఞం, అశ్వమేధ యజ్ఞం, వాజపేయ యజ్ఞంలను నిర్వహించాడు. (ఇది బాగా గుర్తుంచుకోండి).

రాజసూయ యజ్ఞం :

అనగా చక్రవర్తి సింహాసనాన్ని అధిష్టించేటపుడు చేసే యజ్ఞం. దీనికి ఆ రోజుల్లో 24వేల గోవులను బలిచ్చేవారనేది ఒక వాదన.

వాజపేయ యజ్ఞం : సరిహద్దుల వద్ద శత్రువులను భయపెట్టడానికి చేసే యజ్ఞమిది. ఒకరకంగా మన బలాన్ని బలగాన్ని చూపించి వైరిపక్షాలను భయభ్రాంతులకు గురిచేయడం.

అశ్వమేధయజ్ఞం : రాజ్యాలను ఆక్రమించదలచి, మంత్రోచ్ఛారణ చేయబడిన పవిత్ర అశ్వాన్ని పయనింపచేయడం. ఈ అశ్వరాజం ఎంతవరకయితే స్వేచ్ఛగా వెళ్ళగలుగుతుందో అంతవరకు రాజ్యం ఆ అశ్వాన్ని పంపిన రాజుదే, కాదని ఎవరైనా అడ్డు తగిలితే రుణమో, శరణమో తేలిపోయేది.

వాశిష్టపుత్ర శాంతమాలుడు అనేకమంది బ్రాహ్మణ పండితులకి దానధర్మాలు చేసాడు. "విరూపాక్ష పతిమహాసేన పరిగ్రహీత' ఇతని బిరుదు.

1.వాశిష్టపుత్ర శాంతమాలుడు (వైదికం)

2.మాధురీపుత్ర వీరపురుష దత్తుడు (తోలుత వైదికం అనంతరం బౌద్ధం)

3.భట్టిదేవిపుత్ర ఎహుబల (బాహుబలి) శాంతమాలుడు (వైదికం)

4.రుద్రపురుషదత్తుడు (తల్లిపేరు లభించడం లేదు) (వైదికం)

మొదటి పాలకుడైన వాశిష్టపుత్ర శాంతమాలుడు విరూపాక్షపతిని (శివ), మహాసేన (స్కంద), కార్తికేయుల పాద పరిగ్రహీత అని పిలవబడడం జరిగింది.

హిస్టరీ రఫీ సార్,
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238



మాంధాత చక్రవర్తి శిల్పం. ఈ శిల్పంలో ఉన్నది ఇక్ష్వాక రెండో రాజయిన వీరపురుషదత్తుడు. ఇతను జగ్గయ్యపేటలో బౌద్ధ భిక్షువులకు చెయ్యెత్తి అభయముద్ర ఇస్తోన్న శిల్పం. పోటీ పరీక్షల దృష్ట్యా ఈ పాయింట్ చాలా ముఖ్యం.

ప్రాక్టీస్ ప్రశ్నలు

1. ఇక్ష్వాకు స్వామి అనే బిరుదు కలిగిన ఇక్ష్వాక రాజు ఎవరు?

1. యాహుబల శాంతమాలుడు
2. వాశిష్టపుత్ర శాంతమాలుడు 3. రుద్రపురుషదత్త
4. వీరపురుష దత్త

2. వాసిష్టపుత్ర మహాభట్టిదేవిని వివాహమాడిన ఇక్ష్వాక రాజు ఎవరు?

1. వీరపురుష దత్తుడు
2. యెహోబల శాంతమాలుడు
3. రుద్రపురుష దత్తుడు
4. వాశిష్టిపుత్ర శాంతమాలుడు

3. శ్రీలంకకు బర్మాకు బౌద్ధమత ప్రచారం కొరకు బౌద్ధ భిక్షకులను అశోకుడు పంపించాడు. అదేవిధంగా ఇక్ష్వాకుల కాలంలో కాశ్మీరానికి చైనాకి బౌద్ధమత ప్రచారం కొరకు బౌద్ధ భిక్షువుల బృందాన్ని పంపినది ఎవరు?

1. స్కంద శ్రీ 2. బోధి శ్రీ 3. శాంతి శ్రీ
4. అటవీ శాంతిశ్రీ

4. ఆంధ్రుల చరిత్రలో మొట్టమొదటిగా దేవాలయాల నిర్మాణం చేసింది విష్ణుకుండినులు కాదు. ఖచ్చితంగా కాదు. కానీ దేవాలయాల నిర్మాణాన్ని చేపట్టి నాగార్జునకొండ చుట్టుప్రక్కల అనేక దేవాలయ నిర్మాణాలు జరిపింది మరియు మొట్టమొదటిగా దేవాలయాలు ఆంధ్రుల చరిత్రలో నిర్మించింది ఇక్ష్వాకులు. దీనివల్ల వీరి కాలంలో 100 స్తంభాల అతిపెద్ద మండపం గల కుబేర ఆలయం నాగార్జునకొండ పరిసర ప్రాంతాల్లో బయటపడింది. అయితే ఈ దేవాలయానికి దక్షిణాన గల బావిపై గ్రీకు రాయబారి రాసిన ఒక శాసనము ఉన్నది. ఆ శాసనాన్ని రాసిన గ్రీకు రాయబారి పేరును గమనించండి.

1. తది సరస్ 2. అరాయన్
3. సైరస్ 4. జూనో

5. ఇక్ష్వాకులు క్షత్రియులే అని చెప్పిన చరిత్రకారుడు ఎవరు?

1. ఆర్‌జి బండార్కర్ 2. గోపాలచారి
3. విఎ స్మిత్ 4. అయ్యంగార్

6. ఇక్ష్వాకుల కాలంలో ఈ క్రింది దేవాలయాలలో ఒక దేవాలయం నిర్మించబడలేదు. ఆదేవాలయాన్ని గుర్తించండి.

1. సప్తమాత్రికల దేవాలయం
2. నవగ్రహాలయం 3. సర్వదేవాది దేవాలయం
4. మాతృదేవతాలయం

జవాబులు : 1)2, 2)1, 3)2, 4)1, 5)1, 6)4

DSC/TET ENGLISH PREPARATION PLAN

టీచర్ జాబ్ అనేది ప్రతి డి.ఎల్.ఎడ్. మరియు బి.ఎడ్. అభ్యర్థి యొక్క కల. అయితే ఆ కలను సాధించే క్రమంలో అభ్యర్థులు టెట్, డిఎస్సి పరీక్షలలో నెగ్గాల్సి ఉంటుంది. ఈ టెట్, డిఎస్సి పరీక్షల కోసం అభ్యర్థుల మధ్య విపరీతమైన పోటీ ఉంటుంది. డి.ఎల్.ఎడ్. చేసిన ప్రతి అభ్యర్థి కనీసం ఒక్కసారైనా కోచింగ్ సెంటర్ తలుపును తట్టాల్సిందే. టీచర్ జాబ్ అంటే అంత క్రేజ్ మరి.

ప్రాథమిక పాఠశాల ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఎంపిక కావాలనుకున్న అభ్యర్థి పేపర్-1లో అర్హత సాధించి, డిఎస్సిలో మంచి మార్కులు సాధించాల్సి ఉంటుంది. ఈ పరీక్షల్లో రకరకాల సబ్జెక్టులు ఉన్నప్పటికీ అభ్యర్థులు ఎక్కువ కష్టంగా భావించేది లాంగ్వేజ్ ఇంగ్లీష్. నేటి పోటీ ప్రపంచంలో అభ్యర్థి యొక్క ఉద్యోగ నియామక పరిక్షని శాసించగలిగే స్థాయికి చేరుకుంది ఇంగ్లీష్. English is power. English is strength. English is confidence. English is deciding factor.

నిజానికి ఏపితో పోలిస్తే తెలంగాణలో టెట్, డిఎస్సి ప్రశ్నల సరళి కొంచెం క్లిష్టంగానే ఉంటుంది. టెక్స్ట్‌బుక్ వెనుక గ్రామర్ పార్ట్ నుండి డైరెక్టుగా ప్రశ్నలు రావు. ప్రతి టాపిక్ టెక్స్ట్ బుక్ పరిధి దాటి చదవాల్సి ఉంటుంది.

అభ్యర్థులు కూడా కొన్ని రోజులు మాత్రమే ఇంగ్లీష్ చదివి, చివరి రోజున మళ్ళీ ఇంగ్లీష్ చదువుదాం అనుకుంటే ఇంగ్లీష్‌తో కష్టమే. కావున ప్రతి అభ్యర్థి ప్రతిరోజూ 2 లేదా 3 గంటల పాటు ఇంగ్లీష్ కోసం ప్రత్యేకంగా సమయం కేటాయించుకొని, చదివితే మంచిది. మీరు నిజంగా ఇంగ్లీష్ ప్రిపేర్ కాకుండా ఉంటే ఎగ్జామ్స్‌కి వెళ్ళే ముందు మీ మనసులో తెలియని భయం, అలజడి ఉంటాయి. అవేమీ లేకుండా ధైర్యంగా నేను జాబ్ సాధించగలను అనే కాన్ఫిడెంట్ తో పరిక్ష కేంద్రంలోకి అడుగు పెట్టాలంటే ఇంగ్లీష్ అను లక్ష్యాన్ని ప్రిపరేషన్ అనే గురి పెట్టి కొట్టాల్సి ఉంటుంది. ఆ లక్ష్యాన్ని సాధించే క్రమంలో ప్రతి అంశం ఏ విధంగా ప్రిపేర్ కావాలో మన సూర్య దినపత్రిక, ప్రజ్ఞ మ్యాగజైన్ ద్వారా మీ ముందుకు తీసుకురావడం జరిగింది.

1. Parts of Speech : (8)

a) NOUN :

ఈ టాపిక్‌లో Nouns - Types, Singulars - Plurals, Irregular Plurals, Greek words - Latin words, Always Singulars, Always Plurals, Always Singular - Plurals, Noun-Genders, Cases, Noun-Cases, Noun forming suffixes and their meanings మీద దృష్టి సారించాలి. ఆర్టికల్ టాపిక్ మీద నౌన్ టాపిక్ ప్రభావం ఎక్కువగా ఉంటుంది.

i) The British ..... is sailing from southampton early this morning. (TS_TET_2017)

1) fleet 2) herd 3) fleece 4) flock

Answer : 1) fleet (Collective noun topic)

ii) Both my ..... are famous doctors in Hyderabad. (TS_TET_2018)

1) brother-in-laws 2) brother's-in-law
3) brothers-in-law 4) brothers-in-laws

Answer : 3) brothers-in-law (Singular-plural topic_

b) Pronoun :

ఈ టాపిక్‌లో Pronouns - types, Singulars - Plurals, Cases, Pronouns - places, order of Pronouns, Reflexive and Emphatic Pronouns కి తేడా, ఏయే వర్డ్స్ తర్వాత రిఫ్లెక్సివ్ ప్రొనౌన్స్ రావాలి?, ఏయే వర్డ్స్ తర్వాత రాకూడదు? "Let" ప్రక్కన ఏ ప్రొనౌన్ వాడాలి? ప్రిపోజిషన్స్ తర్వాత ఏ ప్రొనౌన్ వాడాలి? Antecedent ప్రక్కన ఏ ప్రొనౌన్ రావాలి? ఒకే ప్రొనౌన్‌ని ఎన్ని రకాల ప్రొనౌన్స్‌గా వాడొచ్చు, ప్రొనౌన్స్‌ని అడ్జెక్టివ్స్‌గా వాడే సందర్భాలు ఏవి? వంటి అంశాలపై పట్టు సాధిస్తే మిమ్మల్ని టెట్, డిఎస్సిలలో టచ్ చేసే వారుండరు.

i. The People followed the principles that Mandela advocated. The word 'that' is a/an:

1) Personal Pronoun
2) demonstrate Pronoun
3) distributive Pronoun
4) relative pronoun

Answer : 4; (Topic - Relative Pronoun)

ii. You and I are friends. Choose the pronoun that can replace the subject, 'You and I'

1. You 2. We 3. They 4. I

Answer : 2; We

c) Verb :

ఈ టాపిక్ నిజంగా ఇంగ్లీష్ గ్రామర్‌ని శాసించగలిగే టాపిక్. ఒక్క వెర్బ్ టాపిక్ పిండి చేసి మీ చేతిలో పట్టారంటే చాలు, గ్రామర్‌లో ఉండే మాక్జిమమ్ టాపిక్స్ మీ జేబులో ఉన్నట్టే. ఎందుకంటే ప్రతి టాపిక్‌లో వెర్బ్ ప్రమేయం తప్పక ఉంటుంది.



అభ్యర్థులు ఈ టాపిక్‌లో Verb-Types, places, Verb-forms, helping verb-places, gerund-participle, Modals, active verb, passive verb, non-continuous verbs, ఏ వెర్బ్ తర్వాత ఆడ్వెర్బ్ మాత్రమే రావాలి?, ఏ వెర్బ్ తర్వాత అడ్జెక్టివ్ మాత్రమే రావాలి? టెన్స్ కి సంబంధించి కంటిన్యూవస్ టెన్స్‌లో ఏ ఫామ్ వెర్బ్స్ వాడతారు? పర్ఫెక్ట్ టెన్స్‌లో ఏ ఫామ్ వెర్బ్స్ వాడతారు? వంటి అంశాల మీద పూర్తి దృష్టి సారించాలి. వీటితో పాటు టైమింగ్ వెర్బ్స్, ఏయే వెర్బ్స్‌ని నౌన్‌గా కూడా వాడచ్చు?, V2,V3 లలో ఏ సఫిక్స్ ని వాడతారు? ఇలాంటి అంశాలపై కూడా పట్టు సాధించాలి.

i. ..... a project is not a simple and easy thing and it requires permission from central Government. (TS_TRT_2018)

1. Undertake 2. To undertaking
3. Undertaken 4. Undertaking.

Answer : 4

ii. I saw him <u>crossing</u> the bridge. (TS_TET_2017)

1. Present participle 2. Gerund
3. Infinitive 4. Past Participle.

Answer : 1

d) Adverb :-

ఈ టాపిక్ ప్రిపేర్ అయ్యేటపుడు Adverbs - types, Adverbs-positions, order of adverbs, ఏ రకమైన ఆడ్వెర్బ్‌కి ఏ రకమైన క్వశ్చన్ వర్డ్ ఉపయోగిస్తాము? Adverb forming Suffixes, '-ly' ఉన్నవన్నీ ఆడ్వెర్బ్స్‌యేనా? ఆడ్జెక్టివ్స్ కూడా అవ్వచ్చా? ఏయే ఆడ్వెర్బ్‌ని ఆడ్జెక్టివ్స్ కూడా వాడవచ్చు? ఏయే టెన్స్‌లో ఏ రకమైన ఆడ్వెర్బ్స్‌ని ఉపయోగిస్తాము? ఏయే పదాలకు '-ly' suffix ఉపయోగించకూడదు? ఆడ్వెర్బ్ ఏయే పార్ట్స్ ఆఫ్ స్పీచ్ గురించి వివరిస్తుంది? వంటి అంశాలపై పరిపూర్ణ దృష్టి సాధిస్తే అందరి కంటే మీరు టెట్, డిఎస్సిలలో ఒక మెట్టు ఎక్కువ ఉన్నట్టే.

1) The horse galloped <u>away</u>.

The underlined word is an adverb of : (TS_TET_16)

1. frequency 2. time
3. result 4. place

Answer : 4; Place

2. There is no coffee - would you like a cup of tea <u>instead?</u> (TS_TET_2017)

Identify the part of speech of the underlined word.

1. Preposition 2. Conjunction
3. Adjective 4. Adverb

Answer : 4; Adverb.

e) ADJECTIVE :

అడ్జెక్టివ్ టాపిక్స్ లో types of adjectives, adjective places, adjective forms, order of adjectives, adjective forming suffixes అంశాలు బాగా ప్రిపేర్ అవ్వాలి. చాలామంది అభ్యర్థులు క్వాలిటేటివ్ అడ్జెక్టివ్ మరియు క్వాంటిటేటివ్ అడ్జెక్టివ్ మధ్య తేడా, న్యుమరికల్ అడ్జెక్టివ్ & క్వాంటిటేటివ్ అడ్జెక్టివ్ మధ్య తేడా, '-ly: adjectives, participle adjectives వంటి క్లిష్ట అంశాల మీద ప్రశ్నలు వేస్తే జవాబు చేయుటకు కష్టపడుతుంటారు. Little, few usage కూడా చదవాలి. కావున అభ్యర్థులు క్లిష్టతర అంశాలపై పట్టు సాధించి, డిఎస్సి సాధించే మార్గాన్ని సులభతరం చేసుకోగలరు.

1) I was ..... to find that the show was .....

Choose the correct answer to complete the sentence. (TS_TET_2022)

1. Surprising, frightened.
2. Surprised, frightening.
3. Surprised, frightened.
4. Surprising, frightening.

Answer : 1; Surprising, frightened.

Topic : Participle adjectives - Usage.

2. One among the following is NOT the suffix of adjectives. Identify it. (TS_TET_2017)

1. -ful 2. -less
3. -some 4.-hood

Answer : 4; -hood

Compare చేస్తూ ప్రిపేర్ కావాల్సిన అంశాలు -

- Possessive Pronouns - Possessive adjectives.
- Demonstrate Pronouns - Demonstrate Adjectives.
- Distributive Pronouns - Distributive adjectives.
- Exclamatory Pronouns - Exclamatory Adjectives
- Relative Pronouns - Relative adverbs.
- Interrogative Pronouns - Interrogative adjectives - Interrogative adverbs.
- '-ly' adverbs - '-ly' adjetives.

f) PREPOSITIONS :

ప్రిపోజిషన్స్ టాపిక్ చాలా మంది అభ్యర్థులు కేవలం బట్టీ పద్ధతిలోనే నేర్చుకుంటారు. కానీ కొన్నిసార్లు ఒకే వెర్బ్ / అడ్జెక్టివ్ 2 లేదా 3 రకాల ప్రిపోజిషన్స్‌ని తీసుకునే అవకాశం ఉంటుంది.

ఉదాహరణకు make of, make from, make with, make by ఇలా Compound Prepositional Phrases మీద కూడా ప్రశ్న అడిగే అవకాశం ఉంది. కాబట్టి ప్రిపోజిషన్స్ వాటి usages, meanings మీద పట్టు సాధిస్తే సులువుగా మార్కులు పొందవచ్చు.

1. ..... the failure of crop due to cyclone, there is a rise in the price of rice. (TS_TRT_2018)

1. Consequent upon 2. In order to
3. Inspite of 4. On behalf of

Answer : 2

2. I am annoyed ..... him ..... what he has done to us. (TS_TET_2022)

1. With, for 2. for, with
3. with, from 4. for, from

Answer : 1

G) CONJUNCTION :

Conjunctions - types, వాటి usages, అనగా reason కి వాడే conjunctions, contrast కి వాడే conjunctions, conditions కి వాడే conjunctions, ఇలా టైప్స్ ని బాగాలుగా విభజించి సన్నద్ధం కావాల్సి ఉంటుంది. Conjunctions తో పాటు conjunctive adverbs (linkers) కూడా ప్రిపేర్ కావాల్సి ఉంటుంది. ఒకే కంజంక్షన్‌ని రకరకాల సంద ర్భాల్లో ఉపయోగించే విధానం, వివిధ రకాల కంజం క్షన్స్‌ని ఒకే సందర్భంలో ఉపయోగించే విధానం తెలుసు కోవాలి. కొన్నిరకాల కంజెంక్షన్స్‌ని ఆడ్వెర్బ్స్, ప్రిపోజి షన్స్‌గా ఉపయోగిస్తారు. దేన్ని బట్టి కంజంక్షన్ అంటాం? దేన్ని బట్టి ఆడ్వెర్బ్ అంటాం? దేన్ని బట్టి ప్రిపోజిషన్ అంటాం? వంటి అంశాల మీద దృష్టి సారిస్తే మార్కులు రాబట్టచ్చు. Subordinate, Coordinate Conjunctions \ మీద పట్టుంటే Types of sentences concept లో సులభంగా మార్కులు సంపాదించవచ్చు.

1. Pick out the correct sentence (TS_TET_2016)

1. No sooner had I put the phone down than it rang again.
2. No sooner than I had put the phone down, it rang again.
3. No sooner than had I put the phone down, it rang again.
4. No sooner I had put the phone down, it rang again.

Answer : 1

ఈ ప్రశ్న No Sooner...than.... అనే Conjunction యొక్క usage word order కి సంబంధించినది.

DSC/TET ENGLISH PREPARATION PLAN

8. INTERJECTION :

ఆంగ్లంలో కొన్ని రకాల sudden feelings " interjections" అంటారు. ఏ ఫీలింగ్స్‌ని ఏ సందర్భంలో ఉపయోగిస్తాం? interjections position ఎక్కడ? interjection అని అనడానికి కావాల్సిన అర్హతలు దానికి ఉన్నాయా అని అన్ని కోణాల్లో ప్రిపరేషన్ చేయాలి. Nouns, adjectives కూడా interjections లాగా ఉపయోగించవచ్చు. interjections తర్వాత (,) కామా, లేదా (!) ఎక్స్‌క్లామేటరీ మార్క్ కూడా రావచ్చు. ఎపుడు కామా (,) రావాలి? ఎపుడు ఎక్స్‌క్లామేటరీ మార్క్ (!) రావాలి? వంటి అంశాలపై దృష్టి సారించి సన్నద్ధం కాగలరు.

1. Choose the interjection that indiates "Attracting attention".

1. Ah! 2. Oh! 3. Oho! 4. Hist!

Answer : 4; Hist.

2.Tense :

ఆంగ్లంలో ప్రతి సెన్టెన్స్‌లో ఏ గ్రామర్ లేదా ఒకాబులరీ ఉంటుందో? లేదో? తెలీదు కాని టెన్స్ మాత్రం తప్పక ఉంటుంది. ఎందుకంటే ప్రతి సెన్టెన్స్ ఏదో ఒక టెన్స్ తప్పక కలిగి ఉంటుంది. టెన్స్ లేనిదే సెన్టెన్స్ రాదు. మీరు ఇంగ్లీష్‌లో వాయిస్ గాని, స్పీచ్ గాని క్వశ్చన్ టాగ్ కానీ, ఇలా ఏ టాపిక్ అయినా తీసుకోండి, ఆ టాపిక్స్ ఆన్సర్ రావాలంటే ముందు ప్రశ్నలోని టెన్స్ తెలుసుండాలి. కాబట్టి ఆ టాపిక్స్‌కి మూలం టెన్సెస్.

టెన్సెస్ మనకు 12 రకాలు ఉన్నాయి. Tenses - Usage, Structures, Tense యొక్క Negative forms, interrogative forms, negative interrogative forms, ఒక టెన్స్‌ని ఇంకో టెన్స్‌తో compare చేస్తూ ప్రిపేర్ కావడం, ప్రశ్నలో కీ వర్డ్‌ని గుర్తుపట్టడం, సెన్టెన్స్ ఏ టెన్స్‌లో ఉందో గుర్తుపట్టడం ఇవన్నీ కూడా మీ ప్రిపరేషన్‌లో భాగమవ్వాలి.

ఈ మధ్య కాలంలో టెన్స్ టాపిక్‌ని వాయిస్‌లో మిక్స్ చేసి అడగడం, టెన్స్‌ని స్పీచ్‌లో మిక్స్ చేసి ప్రశ్నలు అడగడం, టెన్స్‌ని సబ్జెక్ట్ - వెర్బ్ అగ్రిమెంట్‌లో, టెన్స్‌ని if-condition clauses లో మిక్స్ చేసి ప్రశ్నలు అడగడం జరుగుతోంది. అంతేకాక ఏ వెర్బ్ ప్రెజెంట్‌ని చెప్తుంది? ఏ వెర్బ్ పాస్ట్‌ని చెప్తుంది? ఏ వెర్బ్ ఫ్యూచర్ చెప్తుంది? ఏ వెర్బ్ కంప్లీడెట్ యాక్షన్ చెప్తుంది? ఏ వెర్బ్ ఇన్‌కంప్లీటెడ్ యాక్షన్ చెప్తుంది? ఇలా సమగ్ర అవగాహన ఉంటే తప్ప ఆన్సర్ చేయలేం.

అలాగే ఏదైనా ఒక సెన్టెన్స్ ఇంగ్లీష్‌లో ఇచ్చినపుడు ఆ సెన్టెన్స్ యొక్క ఇంగ్లీష్ మీనింగ్ గుర్తించగలగడం కూడా చాలా ముఖ్యం. ప్రశ్న ఏ టెన్స్ మీద, ఏ మోడల్‌లో అడుగుతారనేది ఎవ్వరూ చెప్పలేం. కాబట్టి అభ్యర్థులు పైన చెప్పిన అంశాలన్నీ దృష్టిలో ఉంచుకొని ప్రిపేర్ అయితే టెన్స్‌లో మంచి మార్కులు పొందవచ్చు.

1. By the end of this month, Bhardwaj ..... business in Mumbai for twenty years. (TS-TRT-2018)

1. has been doing
2. will be doing
3. will have been doing
4. will do

Answer : 3), will have been doing (Future perfect continuous tense)

2. Smoking and drinking in public places ..... to avoid nui sance. (TS-TRT-2018)

1. is prohibit 2. are prohibited
3. have prohibited
4. has prohibited

Answer : 2) are prohibited (Simple Present in Passive voice)

3. Articles :

Articles లో ఏవి సింగ్యులర్ Articles? అవి ఎక్కడ ఉపయోగిస్తాం? ఏవి ప్లూరల్ Articles? అవి ఎక్కడ ఉపయోగిస్తాం? Articles పొజిషన్స్, ఏ నౌన్ ముందు Articles వస్తాయి? ఏ నౌన్స్ ముందు Articles రావు? Articles ఉంటే ఏ మీనింగ్? Articles లేకుంటే ఏ మీనింగ్? Exception Cases, Omission of articles ఇలా ప్రతి రూల్‌ని కూలంకుషంగా చదివితే తప్ప మార్కు రాదు. Articles ని బట్టి కొన్నిసార్లు వెర్బ్స్ కూడా మారతాయి. ప్రశ్నలు ఎక్కువ ప్రాక్టీస్ చేయడం వల్ల Articles మీద మార్క్ సంపాదించవచ్చు.

1. You will get ..... best, if there is ..... element of spark in your idea. (TS-TRT-2018)

1. a, the 2. an, the
3. the, a 4. the, an

Answer : 4) The, an

2. ..... water that is there in the can is dirty and is not fit for drinking. (TS-TRT-2018)

1. Little 2. A little
3. The little 4. The few

Answer : 3) The little.

4. Degrees of Comparision :

ఈ topic లో 4 models ఉన్నాయి. ప్రతి model లో P.D. లో, C.D. లో, S.D. లో ఉన్న ప్రత్యేకతను గుర్తించి అభ్యర్థులు ప్రిపేర్ కావాల్సి ఉంటుంది. అలాగే ఏ డిగ్రీ ఆఫ్ కంపారిజన్‌లో ఇచ్చినా ఇంగ్లీష్‌లో మీనింగ్ చెప్పే విధంగా ఉండాలి. ప్రతి మోడల్‌లో P.D. నుండి C.D., S.D. లోకి, C.D. నుండి P.D., S.D. లోకి, S.D. నుండి P.D.,C.D. లోకి మార్చగలిగే విధంగా సన్నద్ధం కావాలి. ఈ టాపిక్‌లో P.D., C.D., S.D. ల structures, Subject verb agreement rules పై పట్టు సాధించాలి.

1. No other democracy in the world is ..... (TS_TET-2017)

1. larger than India
2. the largest in India
3. Not so large as India
4. as large as India

Answer : 4) as large as India (Model-2)

2. Someother boys in the team are atleast as tall as Vineeth.

Change it into comparative degree (TS-TRT-2018)

1. Vineeth is tall than someother boys in the team.
2. Vineeth is not taller than some other boys in the team.
3. Some other boys in the team are not taller as vineeth.
4. Some other boys in the team atleast tallest than Vineeth.

Answer : 2 (Model -4)

5. Speech : -

Direct Speech లో ఉన్న ఒక వాక్యాన్ని ఇన్‌డైరెక్ట్ స్పీచ్‌లోకి మార్చేటపుడు రిపోర్టింగ్ వెర్బ్స్ ఎలా మారుతాయి? దీన్ని బట్టి ఏ కంజెంక్షన్ వస్తుంది? టెన్స్ ఏ రూపంలోకి మారాలి? ఆడ్‌వెర్బ్స్ ఏ విధంగా మారుతాయి? ఇలా ప్రతి అంశాన్ని చదవాల్సి ఉంటుంది.

స్టేట్‌మెంట్స్‌కి ఇన్‌డైరెక్ట్ స్పీచ్ (IDS) రాసే విధానం, ఇంపరేటివ్ సెన్టెన్స్‌కి IDS, Yes/No Questions కి IDS, "Wh" question కి IDS, Exclamatory Sentence కి IDS, Universal Truths, Proverbs కి IDS రాసే విధానం తెలిసుండాలి. టెన్స్ మారని సందర్భాలు, రిపోర్టెడ్ పార్ట్ సబ్జెక్ట్‌ని మార్చే విధానాలు తెలియక చాలామంది అభ్యర్థులు మార్కులు పోగొట్టుకుంటున్నారు.

1. "Shall I ever see her again?" he wondered (TS-TET-2022)

1. He wondered if he would see her again.
2. He wondered if he would ever see her again.
3. He wondered if he will ever see her again.
4. He wondered if he would ever seen her again.

Answer : 2 (Yes/No question - IDS)

2. "Whatever I have told you is true", said Shylaja to her son. (TS-TRT-2018)

1. Shylaja told her son that what ever she had told him was true.
2. Shylaja told her son that what ever she tells him is true.
3. Shylaja told her son that what ever she telling him was true.
4. Shylaja tells her son that what ever she has told him is true.

Answer : 1

6. Question Tags :

Statements కి ఒక చిన్న ప్రశ్న ప్రిపేర్ చేయటమే Question Tag. ఈ Question Tags ని statements కి, imperative sentences కి ప్రిపేర్ చేయడం నేర్చుకోవాలి. Sentence లో ఒక verb ఉన్నపుడు, రెండు verbs ఉన్నపుడు, 3 verbs ఉన్నపుడు, modal verbs ఉన్నపుడు ఇలా ఎన్ని verbs ఉన్నా, ఏ type of verb ఉన్నా question tag ప్రిపేర్ చేయడం నేర్చుకోవాలి. దీంతో పాటు negative words కి అనుగుణంగా question tag చేయడం రావాలి. Indefinite Pronouns కి ఏయే Pronouns వస్తాయి? ఏయే Sentence కి 2 question tags రాయవచ్చు? ఇలా అన్ని కోణాల్లో ప్రిపేర్ కావాలి.

1. I am a teacher, ...?

1. am I 2. amn't I
3. are I 4. aren't I

Answer : 4) aren't I

2. Nobody is there, ...?

1. is they 2. are they
3. isn't they 4. aren't they

Answer : 2) are they

7. Voice :

అభ్యర్థులు statement కి, imperative కి, Yes/No questions కి, 'Wh'-question కి, double object sentence కి, 2 prepositions వచ్చే sentence కి, negative, interrogative, negative interrogative sentence కి, passive voice రాయడం బాగా ప్రాక్టీస్ చేయాలి.

Passive voice లోకి మార్చేటపుడు pronouns మారే విధానం, verbs మారే విధానం, prepositions ఉపయోగించే విధానం, intransitive verbs కూడా P.V. లోకి మారే విధానం, indefinite pronouns ఉన్న sentences కి మార్చే విధానం, ఇలా ప్రతి అంశం ప్రతి మోడల్ పట్ల అవగాహన కలిగి ఉండాలి. అభ్యర్థులు పరీక్షల్లో గందరగోళానికి గురి కాకుండా ఉండాలంటే ఇప్పుడే number of times practice చేయాలి.

1. Who painted this? (Passive Voice) (TET-2022)
   1. who was it painted?
   2. Who was it painted by?
   3. Whom was it painted?
   4. By whom it was painted?
   Answer : 2
2. No one can do anything. (TS-TET-2016)
   1. Anything can be done.
   2. Anything could not be done.
   3. Anything is done.
   4. Nothing can be done.
   Answer : 4

8. Types of Sentences :

ఒక sentence Simple? Complex? Compound? ఏదో చెప్పాలంటే, Finite Verbs గుర్తించే విధానం, Subordinate or Coordinate conjuctionలను గుర్తించే విధానం తెలిసుండాలి. చాలామంది అభ్యర్థులు కేవలం Conjunction చూసి మాత్రమే ఆన్సర్ చేస్తారు. కానీ ఒక్కోసారి ఈ ట్రిక్ పనిచేయదు. ఎందుకంటే Conjunction అనునది ఒక్కోసారి preposition, adverb గా కూడా పనిచేయవచ్చు. కాబట్టి మనకి పర్ఫెక్ట్ ఆన్సర్ కావాలంటే finite verbs గుర్తించే విధానం రావాలి.

1. He came from a poor but edu -cated family.

1. simple 2. complex
3. Compound
4. Complex - compound

Answer : 1) Simple

2. Manoj, who came here, is my friend.

1. Simple 2. Complex
3. Compound
4.Complex-compound

Answer : 2) Complex.

Subordinate Clauses, Main Clauses గుర్తించడం వలన sentence ఏ type క్రిందకి వస్తుందో చెప్పడం సులభతరం అవుతుంది.

(to be continued..)

Karthik Nitturu
English Faculty
Anantapur

ఇంటర్మీడియట్ తర్వాత విద్యావకాశాలు..

తెలుగు రాష్ట్రాలలో ఇంటర్మీడియట్ పరీక్షలు పూర్తయ్యాయి. ఏపీలో ఫలితాలు వెలువడ్డాయి. తెలంగాణలో ఈవారంలో ఫలితాలు వెలువడతాయి.ఇంటర్ తరువాత ఏం చదవాలనే దానిపై విద్యార్థులు దృష్టి సారించారు. ఇంటర్మీడియట్ తర్వాత అనేక విద్యావకాశాలు ఉన్నప్పటికీ నీట్, ఎంసెట్‌లో రాంక్ ఆధారంగా మెడిసిన్/ఇంజనీరింగ్‌లను ఎక్కువ మంది ఎంపిక చేసుకుంటున్నారు. మిగిలిన వారు సాధారణ డిగ్రీ కోర్సులవైపే మొగ్గు చూపిస్తున్నారు. సమాచార సాంకేతిక రంగంలో వచ్చిన విప్లవాత్మక మార్పుల ఫలితంగా అనేక నూతన కోర్సులు ఆవిర్భవించాయి. ఈ కోర్సులు చేయడం వల్ల తక్కువ కాలంలో అధిక వేతనం అందించే ఉద్యోగంలో స్థిరపడవచ్చు. ముందుగా ఇంటర్మీడియట్ తర్వాత గల విద్యావకాశాలను తెలుసుకుందాం.

తెలుగు రాష్ట్రాలలో ఇంటర్‌లో విద్యార్థుల తొలి ఎంపిక సైన్స్ గ్రూప్. మరలా దీనిలో తొలి రెండు ప్రాధాన్యాలు, ఎంపీసీ, బైపీసీ గ్రూపులే. ఎంపీసీ గ్రూప్ తో ఇంటర్మీడియట్ చదివే ప్రతి విద్యార్థి జీవితధ్యేయం ఐఐటీ/ఎంసెట్‌లో ర్యాంక్ సాధించటం. బైపీసీ గ్రూప్ తో ఇంటర్మీడియట్ చదివే ప్రతి విద్యార్థి జీవితధ్యేయం నీట్‌లో ర్యాంక్ సాధించటం.

ఇంజనీరింగ్

ఎంపిసి గ్రూపు తీసుకున్న విద్యార్థులు ఇంజనీరింగ్ వైపు మొగ్గు చూపడం సహజం. ఇంజనీరింగ్‌కు ఎంసెట్‌తో పాటు ఐఐటీ, బిట్‌శాట్ లాంటి ఇతర జాతీయ స్థాయి ప్రవేశపరీక్షలు అనేకం ఉన్నాయి. డీమ్డ్ యూనివర్సిటీలు, ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీల స్థాపనతో ఇంజనీరింగ్‌లో నాణ్యతా ప్రమాణాలతో పాటు, భారీ సంఖ్యలో సీట్లు పెరిగాయి. ఫలితంగా ఏవరేజ్, బిలో ఏవరేజ్ విద్యార్థులకు కూడా సులభంగా సీటు లభిస్తోంది. ఐనా ఎంసెట్‌లో మంచి ర్యాంక్ సాధించడం ద్వారా పేరున్న కాలేజీల్లో మంచి బ్రాంచీలలో సీటు సాధించడం కోసం విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ నుంచే ఎం సెట్ కోసం ప్రిపేర్ అవుతున్నారు. ఇంజనీరింగ్ కోర్సులలో చేరేందుకు మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులుగా ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై ఉండాలి. ఇంజనీరింగ్‌లో సివిల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ సైన్స్, కెమికల్ ఇంజనీరింగ్ వంటి 80కి పైగా బ్రాంచీలలో కోర్సులున్నాయి. ఈ కోర్సుల కాల వ్యవధి నాలుగు సంవత్సరాలు. బ్యాచ్‌లర్ ఆఫ్ ఆర్కిటెక్చర్ కు మాత్రం 5 సంవత్సరాలు కాలవ్యవధి ఉంటుంది.

తెలంగాణలో ఎంసెట్‌ను 2024 మే 9-11 తేదీలలో నిర్వహిస్తున్నారు. వివరాలకు https://eamcet.tsche.ac.in వెబ్‌సైట్ చూడండి. ఆంధ్రప్రదేశ్‌లో ఎంసెట్‌ను ఏపీఈఏపీ సెట్ (Engineering Agriculture and Pharacy Common Entrance Test-APEAPCET) అనే పేరుతో 2024 మే 16-22 తేదీలలో నిర్వహిస్తున్నారు. వివరాలకు https://cets.apsche.ap.gov.in వెబ్‌సైట్ చూడండి.

జెఈఈ- మెయిన్స్

జెఈఈ పరీక్ష మెయిన్స్, అడ్వాన్స్‌డ్ అనే రెండు స్తాయిలలో నిర్వహిస్తారు. ఎన్ఐటీ, ట్రిపుల్ ఐటీలు, ఇతర కేంద్ర ప్రభుత్వ నిర్వహణలో ఉన్న ఇంజనీరింగ్ కళాశాలల్లో ప్రవేశం పొందాలంటే జెఈఈ మెయిన్స్‌లో ఉత్తీర్ణత సాధించాలి.

దీనిలో రెండు పేపర్లుంటాయి. ఇంజినీరింగ్ ప్రవేశాలు కోరుకునేవారు పేపర్-1, ఆర్కిటెక్చర్, ప్లానింగ్ కోర్సులలో ప్రవేశం పొందగోరు అభ్యర్థులు పేపర్-2/2bకు హాజరుకావాలి.

వివరాలకు https://jeemain.nta.nic.in వెబ్‌సైట్ చూడండి.

జెఈఈ- అడ్వాన్స్‌డ్

ఐఐటీలలో బిటెక్, ఇంటిగ్రేటెడ్, బిటెక్ (బిటెక్+ఎంటెక్) కోర్సులలో ప్రవేశానికి జెఈఈ అడ్వాన్స్‌డ్ లో రాంక్ సాధించాలి. జెఈఈ మెయిన్స్‌లో రాంకు ఆధారంగా రెండున్నర లక్షల మందిని జెఈఈ అడ్వాన్స్‌డ్ రాయటానికి ఎంపిక చేస్తారు. దీనిలో రాంక్ ఆధారంగా ఐఐటీలలో సీటు పొందవచ్చు. జెఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష 2024 మే 26న నిర్వహిస్తారు. వివరాలకు https://jeeadv.ac.in వెబ్‌సైట్ చూడండి.

BIT SAT

ఐఐటీ, ఎన్ఐటీ, ట్రిపుల్ ఐటీలతోపాటు ఇంజినీర్ కావాలనే ఆశావాహులు బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వైపు మొగ్గు చూపుతున్నారు. ఈ సంస్థలో ప్రవేశం కొరకు ప్రతి సంవత్సరం బిట్స్ అడ్మిషన్ టెస్టును నిర్వహిస్తున్నారు. మ్యాథమెటిక్స్, లాజికల్ రీజనింగ్, ఇంగ్లీష్, ఫిజిక్స్, కెమిస్ట్రీలలో ప్రశ్నాపత్రం ఉంటుంది. దీనిలో మంచి ర్యాంకు సాధించిన విద్యార్థులు గోవా, హైదరాబాద్, పిలానీలలో బిట్స్ కళాశాలలో ప్రవేశం పొందవచ్చు. వివరాలకు www.bitsadmission.com వెబ్‌సైట్ చూడండి.

డీమ్డ్ యూనివర్సిటీలు...

డీమ్డ్ యూనివర్శిటీలు ఇటీవల కాలంలో సొంత కరిక్యులమ్ తో నూతన కోర్సులను అందిస్తున్నాయి. ఇవి ప్రవేశాలకు సొంత ఎంట్రన్స్ టెస్టులను నిర్వహిస్తున్నాయి. యూనివర్సిటీలకు అనుబంధంగా గల రీజనింగ్ ఇంజనీరింగ్ కాలేజీలు, డీమ్డ్ యూనివర్శిటీలు, ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలు ఇంజనీరింగ్‌లో వివిధ రకాల కోర్సులను అందిస్తున్నాయి.(గ్రూపుల వివరాలకు కింది పట్టికను చూడండి)

మెడికల్

వైద్యో నారాయణో హరిః అంటే వైద్యుడు దేవునితో సమానం. సమాజం వైద్యునికంతటి గొప్ప స్థానం కల్పించింది. అంతేగాక మారుతున్న వాతావరణ పరిస్థితులు, ఆహార పద్ధతుల కారణంగా రోజురోజుకి రోగుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ పరిమిత స్థాయిలోనే వైద్యులు అందుబాటులో ఉన్నారు. పరిమిత సీట్ల వల్ల ఈ కోర్సులో ప్రవేశానికి కాంపిటీషన్ ఎక్కువ. విద్యార్థులు, తల్లిదండ్రులుకూడా మెడిసిన్‌వైపు మక్కువ చూపిస్తున్నారు.

ఈ కోర్సులో ప్రవేశించాలంటే ఇంటర్మీడియట్‌లో బయాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ (బైపిసి) గ్రూపుతో ఉత్తీర్ణులై జాతీయ స్థాయిలో నిర్వహించే నీట్-యూజీ పరీక్షలో రాంకు తెచ్చుకోవాలి. నిజానికి వైద్య విద్య అంటే కేవలం ఎం.బి.బి.ఎస్. మాత్రమే కాదు డెంటల్, హోమియోపతి, ఆయుర్వేదం, యునాని, న్యాచురోపతి, వెటర్నరీ సైన్స్, ఫిజికల్ మెడిసన్‌అండ్ రీహాబిలిటేషన్ మొదలైన కోర్సులు ఉన్నాయి.

వైద్యవిద్యను అభ్యసించుటకు నీట్-యూజీలో ర్యాంక్ ఆధారంగా వివిధ కళాశాలలో సీట్లు కేటాయిస్తారు. దేశం మొత్తం మీద అందుబాటులో నున్న లక్షా పదివేల సీట్ల కోసం దాదాపు 25 లక్షల మంది పోటీ పడతారు.. తెలంగాణ రాష్ట్రంలో మెడికల్ కాలేజీలలో ప్రభుత్వ రంగంలో 5387 సీట్లు, ప్రైవేటు రంగంలో 6193 సీట్లు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో మెడికల్ కాలేజీలలో ప్రభుత్వ రంగంలో 5104 సీట్లు, ప్రైవేటు రంగంలో 4966లో మెడికల్ సీట్లు అందుబాటులో ఉన్నాయి. వీటిలో 15 శాతం సీట్లు జాతీయ కోటాలో, 85 శాతం సీట్లు జాతీయ రాష్ట్ర కోటాలోమెరిట్ ఆధారంగా భర్తీ చేస్తారు. ఎంబిబిఎస్ పూర్తి చేసిన వారు ప్రభుత్వ ప్రైవేటు హాస్పటల్స్‌లో జూనియర్ డాక్టర్ నుండి కెరీర్ ప్రారంభించి ఉన్నత స్థాయికి చేరుకోవచ్చు.

ఆయుర్వేద, హోమియోపతి...

ఎంబిబిఎస్‌లో సీటు సాధించలేకపోయిన అభ్యర్థులు ప్రత్యామ్నాయంగా ఆయుర్వేద, హోమియోపతి వైద్యాలకు ప్రాధాన్యం గల బ్యాచిలర్ ఆఫ్ ఆయుర్వేదిక్ మెడిసిన్ అండ్ సర్జరీ, బ్యాచిలర్ ఆఫ్ హోమియెపతిక్ మెడిసిన్ అండ్ సర్జరీ పూర్తి చేయవచ్చు. ఈ కోర్సులు పూర్తి చేసిన వారికి కూడా ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయి.

బిడిఎస్ ....

మెడికల్ కోర్సులలో ఎంబిబియస్ తర్వాత ప్రాచుర్యం పొందిన కోర్సు బిడియస్. ఎంబిబియస్‌కు వర్తించే నియమ నిబంధనలే దీనికీ వర్తిస్తాయి.నీట్-యూజీ పరీక్షలో రాంకు ఆధారంగా బీడీఎస్ లో సీటు లభిస్తుంది. దంత వైద్యులకు ప్రభుత్వ వైద్యశాలలు, కార్పొరేట్ హాస్పిటల్స్‌లో వైద్యులుగా అవకాశాలున్నాయి. సొంత వైద్యశాలను స్థాపించుకొని ప్రాక్టీస్ చేసుకోవడానికి కూడా అవకాశాలుఅపారంగా ఉన్నాయి.

వెటర్నరీ సైన్స్ ...

మనది వ్యవసాయ ఆధార దేశం. వ్యవసాయానికి పశువులకు అవినాభావ సంబంధం ఉంది. భారతదేశంలోనే మెడిసిన్ తర్వాత ఎంతో డిమాండ్‌గల కోర్సు వెటర్నరీ సైన్స్.

తగిన సంఖ్యలో వెటర్నరీ డాక్టర్లు లభ్యంకాక పశువైద్యాధికారుల పోస్టులు ఖాళీగా ఉంటున్నాయి. తిరుపతి, హైదరాబాద్‌లలో వెటర్నరీ కళాశాలలు ఉన్నాయి.

Engineering Branches

Ane - Aeronautical Engineering
Aei-Applied Electronics& Instrumentation Engineering
Aut - Automobile Engineering
AI- Artificial Intelligence
AIml-Artificial intelligence and Machine learning
ARE-Automation and Robotics Engineering
Bme - Bio-medical Engineering
Bio - Bio-technology
Cbe - Chemical Bio-engineering
Che - Chemical Engineering
Cpe - Chemical Petrol Engineering
Civ - Civil Engineering
Cee - Civil Environmental Engineering
CeR - Ceramic Technology
Cse - Computer Science & Engineering
Css - Computer Science & Systems Engineering
Cs- Cyber security
Ds- Data Science
Eee - Electrical & Electronics Engineering
Ece - Electronics & Communication Engineering
Ecm - Electronics & Computer Engineering
Eie - Electronics & Instrumentation Engineering
Etm - Electronics & Telematics
Ecs - Electronics Conrol Systems Engineering
Fpt - Food Processing Technology
GIO - Geo Informatics
Inf - Information Technology
Ice - Instrumentation & Control Engineering
Ist-Instrumentation Engineering/ Technoloy
ME - Marine Engineering
Mec - Mechanical Engineering
Mmc - Mechanical Marine Engineering
Mct - Mechanical(mechatronics)
Met - Metallurgical Engineering
Mmt - Metallurgy And Material Technology
Min - Mining Engineering
Nva - Naval Architecture
Phm - Pharmacy,
Pe Petrolium Engineering
Ipe - Production / Industrial Production
Re-Robotics Engineering
Tex - Textile Technology

మెడికల్ , పారా మెడికల్ కోర్సులు

MBBS : Bachelor of Medicine & Bachelor of Surgery
BDS :Bachelor of Dental Surgery
BAMS :Bachelor of Ayurvedic Medicine and Surgery
BHMS :Bachelorof Homoeopathic Medicine and Surgery
BNYS :Bachelor of Naturopathy and Yogic Sciences
BUMS :**Bachelor of Unani Medicine and Surgery**
BPT :Bachelor of Physiotherapy
BSc(MLT):Bachelor of Sciences(Medical Laboratory Technology)
BSc(N) 4Y: Bachelor of Sciences(Nursing) 4 year course
BSc(N) 2Y: Bachelor of Sciences(Nursing) 2 year course
BSc(O) : Bachelor of Sciences(Optometry)
BSLA :Bachelor in Speech Language Pathology and Audiology



ఇంటర్మీడియట్ తర్వాత విద్యావకాశాలు..

ఈ వెటర్నరీ కళాశాలలు ఐదు సంవత్సరాల బ్యాచ్‌లర్ ఆఫ్ వెటర్నరీ సైన్స్ అండ్ యానిమల్ హజ్బెండ్రీ కోర్సును ఆఫర్ చేస్తున్నాయి. ఇంటర్మీడియట్‌లో బయాలజీ, ఫిజిక్స్ కాంబినేషన్‌తో అడ్మిషన్ సంవత్సరం అక్టోబర్ నాటికి కనీసం 16 సంవత్సరాలు నిండినవారు పై కోర్సులలో ప్రవేశం పొందవచ్చు. ఈ కోర్సు పూర్తి చేసిన వారికి వెటర్నరీ హాస్పిటల్స్, జూ, వైల్డ్ లైఫ్ శాంక్చూరీ. పౌల్ట్రీ రంగాలలో ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి.

ఫిజికల్ మెడిసన్ అండ్ రీహాబిలిటేషన్

ఫిజియోథెరపీ, ఆక్యుపేషనల్ థెరపీ, ఆడియాలజీ, స్పీచ్ థెరపీ అండ్ హియరింగ్, మానసిక వికలాంగులకు ప్రత్యేక చికిత్సా పద్ధతులు ఫిజికల్ మెడిసన్ అండ్ రీహాబిలిటేషన్‌లో భాగం. దీనిలో డిగ్రీ, డిప్లొమా కోర్సులు కూడా ఉన్నాయి.

అగ్రికల్చర్ ఇంజనీరింగ్

ఇంటర్ పాసయిన తర్వాత వ్యవసాయ విద్యలో అనేక కోర్సులు ఉన్నాయి. బియస్సీ అగ్రికల్చర్, బిటెక్ అగ్రికల్చర్ ఇంజనీరింగ్, బియస్సీ ఫారెస్ట్రీ, బ్యాచ్‌లర్ ఆఫ్ ఫిషరీ సైన్సెస్, బియస్సీ డైరీ టెక్నాలజీ, బియస్సీ సెరికల్చర్, బియస్సీ హార్టీకల్చర్. బాపట్ల, రాజేంద్రనగర్ (హైదరాబాద్), తిరుపతిలలో అగ్రికల్చర్ కాలేజీలున్నాయి. ఇవి ఇంటర్మీడియట్ పాసయిన విద్యార్థులకు 4 సంవత్సరాల బియస్సీ అగ్రికల్చరల్ సైన్స్ కోర్సును అందిస్తున్నాయి. బాపట్ల అగ్రికల్చర్ కాలేజీ 4 సంవత్సరాల బిటెక్ ఇంజనీరింగ్ కోర్సును అందిస్తోంది. తిరుపతిలోని కాలేజ్ ఆఫ్ వెటర్నరీ సైన్స్ 4 సంవత్సరాల బియస్సీ డైరీ టెక్నాలజీ కోర్సును అందిస్తోంది. రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం బియస్సీ హార్టీ కల్చర్ కోర్సులను అందిస్తోంది.ఎంసెట్ ర్యాంక్ ఆధారంగా సీట్లను భర్తీ చేస్తారు.

నర్సింగ్

ఆధునిక వైద్య సదుపాయాలు విస్తరించి కార్పొరేట్ హాస్పిటల్స్ పెరగడంతో నర్సింగ్‌కు డిమాండ్ పెరిగింది. నర్సింగ్ స్కూల్స్ కూడా విస్తరించాయి. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థులకు మన రాష్ట్రంలో మూడేళ్ల జనరల్ నర్సింగ్ అండ్ మిడ్ వైఫరీ కోర్సు, నాలుగేళ్ల బియస్సీ నర్సింగ్ కోర్సులు అందుబాటులో ఉన్నాయి. హైదరాబాద్‌లోని నిమ్స్ బియస్సీ నర్సింగ్ కోర్సు నందిస్తోంది. వివరాలకు www.nims. edu.in చూడండి.నర్సింగ్ కోర్సు పూర్తి చేసినవారికి కార్పొరేట్ హాస్పిటల్స్‌తో పాటు గల్ఫ్ దేశాలలో, అమెరికా, యూరోప్ తదితర పాశ్చాత్య దేశాలలోనూ విస్తృత సంఖ్యలో ఉద్యోగాలు లభిస్తున్నాయి.

హెహామ్ సైన్స్

మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హోమ్ సైన్స్‌లో డిగ్రీ చేసినవారికి టీచింగ్, హాస్పిటల్స్, హోటల్స్, కమ్యూనిటీ డెవలప్‌మెంట్, వెల్‌ఫేర్ ప్రాజక్టులు తదితర రంగాలలో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి. ఎంసెట్‌లో ర్యాంక్ ఆధారంగా వీటిలో ప్రవేశం లభిస్తుంది. మ్యాథ్స్, ఫిజికల్ సైన్సెస్, బయోలాజికల్ సైన్సెస్ కాంబినేషన్లతో ఇంటర్ ఉత్తీర్ణులు ఈ కోర్సుకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ కోర్సు వ్యవధి నాలుగేళ్ళు. మొదటి రెండు సంవత్సరాల్లో కామన్ సబ్జక్టులుంటాయి. చివరి రెండేళ్ళలో స్పెషలైజేషన్స్ ఎంచుకోవాలి. ఫుడ్ అండ్ న్యూట్రిషన్, ఫ్యామిలీ రిసోర్స్ మేనేజ్‌మెంట్, హోమ్‌సైన్స్ ఎక్స్‌టెన్షన్ అండ్ కమ్యూనికేషన్ మేనేజ్‌మెంట్, హ్యూమన్ డెవలప్‌మెంట్ అండ్ ఫ్యామిలీ స్టడీస్, టెక్స్‌టైల్స్ అనే స్పెషలైజేషన్లుంటాయి. కోర్సు పూర్తి చేసిన వెంటనే ప్రముఖ ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీలలో ఉపాధి అవకాశాలు లభిస్తాయి. బిఎస్సీ హోం సైన్స్ విద్యార్థులు ఆచార్య ఎన్‌జి రంగా, అగ్రికల్చరల్ యూనివర్సిటీ, వెంకటేశ్వర యూనివర్సిటీ, శ్రీ సత్యసాయి డీమ్డ్ యూనివర్సిటీలలో ఎంఎస్సీ అభ్యసించవచ్చు. ఆసక్తి గల అభ్యర్థులు పిహెచ్‌డి పూర్తి చేసి బోధన/పరిశోధర రంగాలవైపు అడుగులు వేయవచ్చు.

ఫార్మసీ

అభివృద్ధితో పాటు వాతావరణ పరిస్థితులు, కాలుష్యం తదితర కారణాల వల్ల అభివృద్ధి చెందుతున్న దేశాల్లో అత్యధిక ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారు. డాక్టర్లు సూచించిన మందులు ఇవ్వడంలో నూ, ప్రసిద్ధ మందుల తయారీ కంపెనీల్లో సంబంధిత ప్రక్రియను పర్యవేక్షించడంలోనూ ఫార్మసిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇంటర్ బైపిసి/ఎంపిసి విద్యార్థులకు ఫార్మసీలో డిప్లొమా, బ్యాచిలర్ కోర్సులు అందుబాటులో ఉన్నాయి. కోర్సు పూర్తి చేయగానే వీరికి రెడ్డి లాబ్స్, వసుధ ఫార్మశీ, మెడ్ ప్లస్, అపోలో వంటి సంస్థలతోపాటు దేశం లోని అనేక ప్రతిష్టాత్మక సంస్థలలో ఉపాధి అవకాశాలున్నాయి.ఈ కోర్సు పూర్తి చేసిన వారు మెడికల్ షాపులు స్థాపించి సొంత వ్యాపారం నిర్వహించుకోవచ్చు. ఎంఫార్మసీ పూర్తి చేసి పరిశోధన/బోధన రంగాల్లో ప్రవేశించవచ్చు. బైపీసీ విద్యార్థులకు డిఫార్మసీ, ఎంఫార్మసీతోపాటు ప్రాక్టికల్ ఓరియెంటెడ్‌గా రూపుదిద్దుకున్న ఫార్మడీ ఇటీవల ప్రాచుర్యం పొందింది.

హార్టికల్చర్

ఇటీవల కాలంలో అత్యంత ప్రాచుర్యం పొందుతున్న కోర్సులలో హార్టికల్చర్ ఒకటి. ఈ రంగం మన దేశ జిడిపిలో అత్యధిక వాటాను కలిగి ఉంది. నిత్య జీవితంలో మనం ఉపయోగిస్తున్న ఆకుకూరలు, కూరగాయలు ఉద్యానవనాలనుండి సేకరిస్తారు. నాణ్యమైన ఉత్పత్తులు అందించడంలోనూ, సేంద్రీయ ఎరువులతో అత్యధిక దిగుబడి సాధించడంలోనూ హార్టికల్చరిస్టులు ఉద్యానవన రైతులకు సహకారం అందిస్తారు. ఈ కోర్సులో ప్రవేశించాలంటే బైపిసితో ఇంటర్ ఉత్తీర్ణులు కావాలి. ఈ కోర్సు కాల వ్యవధి నాలుగేళ్ళు. ఎంసెట్ ర్యాంకు ఆధారంగా ఈ కోర్సులో ప్రవేశం కల్పిస్తారు. ఈ కోర్సు పూర్తి చేసిన వారికి ప్రభుత్వ ప్రైవేటు సంస్థలలో, నర్సరీలు, ఎరువులు, రసాయనాల తయారీ కంపెనీలు, ఇన్సూరెన్స్ కంపెనీల్లో ఉపాధి లభిస్తుంది.

హార్టికల్చర్‌లో ఎంఎస్సీ, పిహెచ్‌డి అభ్యసించి బోధనా, పరిశోధనా రంగాలవైపు వెళ్ళవచ్చు. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రిసెర్చ్ జెఆర్ఎఫ్‌లో ఉత్తమ ర్యాంకు సాధించి ఫెలోషిప్ సాధించవచ్చు.

ఇంటిగ్రేటెడ్ కోర్సులు

ఇటీవల బహుళ ప్రాచుర్యం పొందుతున్న కోర్సులు ఇంటిగ్రేటెడ్ కోర్సులు. ప్రస్తుతం ఇంటర్ తర్వాత విద్యార్థుల అభిరుచి మేరకు డిగ్రీ పూర్తి చేసి ఐసెట్, యూనివర్సిటీ సెట్‌ల ద్వారా పీజీ కోర్సులను అభ్యసిస్తున్నారు. ఈ విద్యా విధానాన్ని కొనసాగిస్తూనే ఇంటిగ్రేటెడ్ కోర్సుల పేరుతో ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులకు ప్రవేశపరీక్షల ద్వారా సైన్స్, ఆర్ట్స్, మేనేజ్‌మెంట్ కోర్సులలో రాష్ట్రంలోని పలు యూనివర్సిటీలు ప్రవేశం కల్పిస్తున్నాయి. ఈ ప్రవేశ పరీక్ష ద్వారా ఆర్ట్స్, కామర్స్, సైన్స్ కోర్సులలో పీజీ పూర్తి చేసి అధ్యాపకులుగా స్థిరపడవచ్చు. అభిరుచి గల వారు పరిశోధనా రంగాన్ని ఎంచుకోవచ్చు.

ఇంటిగ్రేటెడ్/డిప్లొమో/సర్టిఫికెట్ కోర్సులు , ఇంటిగ్రేటెడ్ ఎమ్మెస్సీ (ఐదేళ్లు) , ఇంటిగ్రేటెడ్ ఎంటెక్ (ఐదేళ్లు) ,బిబిఎ ఎల్ఎల్‌బీ,బిఎఎల్ఎల్‌బీ,బీకాంతో ఏసీడబల్యుఎఐ, బీబీఏ– ఎంబీఏ వంటి ఇంటిగ్రేటెడ్ కోర్సులు ఇటీవల ప్రాచుర్యం
పొందుతున్నాయి.

డిప్లొమా ఇన్ ఎడ్యుకేషన్

ఇంటర్మీడియట్ తర్వాత గౌరవంతో పాటు మంచి వేతనం కల ఉద్యోగం పొందేందుకు ఉత్తమమైన మార్గం టీచర్ ట్రైనింగ్ కోర్సు చేయడం. ఉపాధ్యాయ వృత్తిపై మక్కువ గలవారు ఇంటర్మీడియట్ తర్వాత డిఎడ్ కోర్సును పూర్తి చేయడం ద్వారా ఉపాధ్యాయ వృత్తిలో స్థిరపడవచ్చు. ప్రభుత్వం డియస్సీ ద్వారా వేల సంఖ్యలో టీచర్ ఉద్యోగాలను భర్తీ చేస్తోంది. ప్రైవేటు విద్యాసంస్థలు కూడా డిఈడి పూర్తి చేసిన వారికి ఐదంకెల వేతనంతో రిక్రూట్ చేసుకుంటున్నాయి. ఇంటర్ ఉత్తీర్ణులైన విద్యార్థులు డైట్‌సెట్ పరీక్ష ద్వారా డిఎడ్‌లో చేరవచ్చు.
వివరాలకు http:dietcet.cgg.gov.in ,
deecet.cdsc.telangana. gov.in వెబ్‌సైట్ చూడండి.

ఛార్టెడ్ అకౌంటెన్సీ

ఇంటర్మీడియట్‌లో సిఇసీ, ఎంఇసీ గ్రూప్ అభ్యర్థులు ఛార్టెడ్ అకౌంటెన్సీ, కంపెనీ సెక్రటరీ కోర్సులు అభ్యసించడం ద్వారామంచి భవిష్యత్తు పొందవచ్చు. ఆసక్తి గల బైపీసి, ఎంపీసీ గ్రూప్ అభ్యర్థులుకూడా ఈ కోర్సులను ఎంచుకోవచ్చు. ఇటీవలి కాలంలో ఇంటర్మీడియట్‌తోపాటే సిఎ, ఐసీఏఐ (గతంలో ఐసీడబ్ల్యుఏఐ) ఓరియెంటేషన్‌తో తరగతులు నిర్వహిస్తున్నారు. ఇంటర్ పూర్తవగానే సీఏ, ఐసిఎఐలలో పూర్తి స్థాయిలో శిక్షణ తీసుకుంటున్నారు. వీటి గురించి మరింత సమాచారం కోసం www.icai.org, www.icsi.edu వెబ్‌సైట్‌లను సందర్శించండి.

న్యాయశాస్త్రం

పురాతన కాలం నుండి న్యాయశాస్త్రానికి మంచి డిమాండ్ ఉంది. మారుతున్న సామాజిక, ఆర్థిక, పరిస్థితుల కనుగుణంగా న్యాయవాద వృత్తి కొత్త రూపు సంతరించుకుంటోఉజజ్ఝుటజ్ఝిజ
ంది. దేశ స్వాతంత్రోద్యమంలో కీలక భూమిక పోషించిన జవహర్‌లాల్ నెహ్రూ, మహాత్మాగాంధీ, సర్దార్ వల్లభాయి పటేల్ మొదలైన వారు న్యాయవాద వృత్తి ద్వారా జనసామాన్యంలో పేరు ప్రఖ్యాతులు సాధించిన వారే. ఇంటర్మీడియట్ అర్హతగల అభ్యర్థులు 5 ఏళ్ళ లా కోర్సును అభ్యసించవచ్చు. రాష్ట్రంలోనూ, దేశంలోనూ ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయాల్లో ప్రవేశానికి లాసెట్ ప్రవేశపరీక్ష నిర్వహిస్తున్నారు. తెలుగు రాష్ట్రాలలో లాసెట్ ఎంట్రన్స్ టెస్టులో పొందే ర్యాంకు ఆధారంగా లా కోర్సులలో ప్రవేశం లభిస్తుంది. దేశంలోని ప్రతిష్టాత్మక విద్యాలయాల్లో న్యాయవాద విద్యను అభ్యసించాలంటే కామన్ లా అడ్మిషన్ టెస్ట్ క్లాట్‌లో అర్హత సాధించాలి. నేషనల్ లా యూనివర్సిటీ, ఢిల్లీ నిర్వహించే ఎంట్రన్స్ టెస్టు ద్వారా దేశంలోని ప్రసిద్ధ సంస్థల్లో న్యాయవాద విద్యను అభ్యసించవచ్చు. కోర్సు పూర్తి చేసిన వారు బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిర్వహించే రాత పరీక్షలో ఉత్తీర్ణత సాధించి బార్‌లో మెంబర్ షిప్ తీసుకోవాలి. తదనంతరం సీనియర్ న్యాయవాది లేదా లా ఫర్మ్‌లలో జూనియర్‌గా చేరి వృత్తిలో మెళకువలు తెలుసుకొని స్వంత ప్రాక్టీసు ప్రారంభించవచ్చు. పలు ప్రైవేటు, ప్రభుత్వ సంస్థలు న్యాయవాదులను లీగల్ అడ్వైజర్‌గా నియమించుకుంటున్నాయి. ప్రభుత్వ రంగంలో జిల్లాకోర్టులు, హైకోర్టులలో ఉద్యోగం సాధించి ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చు. ఇటీవల పలు బ్యాంకులు కూడా లాయర్స్‌ను స్పెషలిస్ట్ ఆఫీసర్స్‌గా రిక్రూట్ చేస్తున్నాయి. విదేశీ సంస్థలు న్యాయవాద వృత్తిలో ఔట్‌సోర్సింగ్‌ను ప్రారంభించి తమ చట్టాలకు అనుగుణంగా న్యాయవాదులకు శిక్షణనిచ్చి మంచి వేతనంతో ఉపాధి కల్పిస్తున్నాయి.

ఏవియేషన్ ....

విమానయాన రంగం ఇటీవలి కాలంలో మన దేశంలో శరవేగంగా అభివృద్ధి చెందుతోంది. స్వల్ప వ్యవధి కోర్సులకు అధిక వేతనాన్ని అందించే రంగాలలో ఏవియేషన్ ప్రధానమైనది. దీనిలో టెక్నికల్, నాన్‌టెక్నికల్ కోర్సులు ఉన్నాయి. టెక్నికల్ ఉద్యోగాలకు ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్‌లు అర్హులు. నాన్‌టెక్నికల్ కోర్సులకు ఇంటర్మీడియట్ చదివినవారు అర్హులు. ఎయిర్ హోస్టెస్, క్యాబిన్‌క్రూ, గ్రౌం డ్‌క్రూ వంటి ఉద్యోగాలు ఇందులో ప్రధానమైనవి.

ఈ రంగంలో ఎయిర్ హోస్టెస్, గ్రౌండ్ స్టాఫ్, ఏరోనాటికల్ ఇంజినీరింగ్ వంటి విభాగాల్లో ఉపాధి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఏరోనాటిక్స్, ఫ్రాంక్లిన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎయిర్ హోస్టెస్ ట్రైనింగ్, ఆసియా ఫసిఫిక్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఇన్ ఎయిర్ హోస్టెస్ వంటి సంస్థలు ఏడాది వ్యవధి గల డిప్లొమా కోర్సులను అందిస్తున్నాయి. ప్రాంతీయభాషలు, ఇంగ్లీష్‌తోపాటు విదేశీ భాషలలోనైపుణ్యం గల వారికి భారీ వేతనాలతో ఉపాధి లభిస్తుంది.

ఇంటర్మీడియట్ తర్వాత విద్యావకాశాలు..

JOURNALISM

ఏరోనాటికల్ ఇంజనీరింగ్....

ఎంసెట్ ఆధారంగా ఏరోనాటికల్ ఇంజినీరింగ్ కోర్సులో ప్రవేశం కల్పిస్తారు. కోర్సులో భాగంగా విమానాలు, హెలికాప్టర్లు, క్షిపణులు, శాటిలైట్ల డిజైనింగ్ వంటి అంశాల్లో శిక్షణనిస్తారు. బిటెక్ పూర్తి చేసిన అభ్యర్థులు ఏరోడైనమిక్స్,ప్రొపల్షన్ వంటి స్పెషలైజేషన్లలలో ఎంటెక్ పూర్తి చేయవచ్చు. యూనివర్సిటీ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీ స్టడీస్ ఏరోనాటికల్ ఇంజినీర్లకు ప్రత్యేకంగా ఏవియేషన్ మేనేజ్‌మెంట్ కోర్సును అందిస్తుంది. ఈ కోర్సు పూర్తి చేసినవారికి ఇస్రో, డిఆర్‌డిఓ వంటి ప్రతిష్టాత్మక సంస్థల తోపాటు ప్రముఖ విమాన తయారీ సంస్థలలో భారీ వేతనంతో ఉపాధి అవకాశాలున్నాయి. మన దేశంలో ఐఐటీలతోపాటు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పేస్ సైన్స్ అండ్ టెక్నాలజీ 70 శాతం మార్కులతో ఇంటర్ ఉత్తీర్ణులకు ఏరోస్పేస్ ఇంజినీరింగ్ కోర్సును అందిస్తుంది.

ఆర్కిటెక్చర్....

నింగి నంటే భవనాలు, ప్రముఖ స్టేడియంలు, హాస్పిటల్స్, పాఠశాల భవనాలు, అపార్ట్‌మెంట్‌లు ఇలా ఏ భవన సముదాయం గురించి మాట్లాడుకున్నా వాటి డిజైనింగ్‌లో ప్రధాన పాత్ర పోషించేది ఆర్కిటెక్చరల్ ఇంజినీరింగ్. ఈ కోర్సుకు నేటి యువతలో మంచి క్రేజ్ ఉంది. ఐదేళ్ళ వ్యవధి గల ఈ కోర్సుకు ఇంటర్ ఎంపిసి విద్యార్థులు అర్హులు. ఈ కోర్సు అభ్యసించాలనే అభ్యర్థులు దేశ వ్యాప్తంగా నిర్వహించే నేషనల్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఆర్కిటెక్చర్ పరీక్షలో అర్హత సాధించాలి. బిఆర్క్ పూర్తి చేసిన విద్యార్థులు డిజైనింగ్, రీజనల్ ప్లానింగ్, బిల్డింగ్ ఇంజనీరింగ్ అండ్ మేనేజ్‌మెంట్ తదితర స్పెషలైజేషన్లలో ఉన్నత విద్యనభ్యసించవచ్చు.

జర్నలిజం...

ప్రజాస్వామ్య వ్యవస్థను పరిరక్షిస్తూ, ప్రజా సమస్యలను ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రభుత్వం, రాజకీయ పక్షాల దృష్టిలోకి తెస్తూ వాటి పరిష్కారాలకు తోడ్పాటునందిస్తున్న వృత్తిలో జర్నలిజం ప్రధానమైనది. ఈ రంగం మీద అభిరుచి గల అభ్యర్థులు ఇంటర్మీడియట్ అర్హతతో జర్నలిజంలో డిప్లొమా కోర్సులు పూర్తి చేసి ఉపాధి పొందవచ్చు. మాస్ కమ్యూనికేషన్ ఒక సబ్జెక్టుగా అనేక విద్యా సంస్థలు డిగ్రీ స్థాయిలో కోర్సులను అందిస్తున్నాయి. సాధారణ గ్రాడ్యుయేట్లు కూడా బ్యాచిలర్ ఇన్ జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్‌లో ఏడాది వ్యవధి గల డిగ్రీ, పీజీ కోర్సులు పూర్తి చేసి మంచి వేతనంతో మీడియాలో రిపోర్టర్, సబ్ ఎడిటర్లుగా కెరీర్ ప్రారంభించవచ్చు. అనుభవం, నాలెడ్జ్ ఆధారంగా సిటీ బ్యూరో, స్టేట్ బ్యూరోల స్థాయి నుండి ఎడిటోరియల్ బోర్డు స్థాయికి ఎదగవచ్చు. ఎలక్ట్రానిక్ మీడియాలో ఇన్‌పుట్ ఎడిటర్ల, స్క్రాలింగ్ అసిస్టెంట్‌గా, ప్రోగ్రామ్ ప్రొడ్యూసర్‌గా , న్యూస్ రీడర్‌గా ఇలా అనేక విభాగాల్లో ఉద్యోగాలు లభిస్తున్నాయి.సోషల్ మీడియాలో జర్నలిజంలో అనుభవం గల వారికి విస్తృత ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి. సమాజంలో కూడా మంచి గుర్తింపు ఉంటుంది. అనేక కళాశాలలు, విశ్వవిద్యాలయాలు జర్నలిజం కోర్సు పూర్తి చేసిన అభ్యర్థులకు పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్‌గా నియమించుకుంటున్నాయి. సెక్రటేరియట్ వంటి ప్రభుత్వ విభాగాల్లో జూనియర్, సీనియర్ రిపోర్టర్ల భర్తీ లో వీరికి ప్రాధాన్యముంటుంది. అన్ని ప్రముఖ తెలుగు దిన పత్రికలు, ద హిందూ, టైమ్స్ ఆఫ్ ఇండియా వంటి ఇంగ్లీషు దినపత్రికలు సొంత జర్నలిజం స్కూల్ ద్వారా ఔత్సాహికులైన అభ్యర్థులకు ప్రవేశపరీక్ష నిర్వహించి ఎంపిక చేసిన వారికి శిక్షణనిచ్చి తమ సంస్థల్లోనే ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాయి.

హోటల్ మేనేజ్‌మెంట్...

గ్లోబలైజేషన్ కారణంగా దేశాల మధ్య అంతరం తగ్గిపోయింది. ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల్లో జరుగుతున్న సదస్సులు హాజరవుతున్న డెలిగేట్స్, ప్రపంచ ప్రసిద్ధి గాంచిన అనేక పర్యాటక ప్రదేశాలను వీక్షించడానికి దేశవిదేశాల నుండి పర్యాటకుల తాకిడితో ఈ రంగం బాగా విస్తరించింది. తదనుగుణంగా సుశిక్షితులైన ఉద్యోగ బృంద అవసరం పెరిగింది. ఈ డిమాండ్‌ను తీర్చడం కోసం దేశ వ్యాప్తంగా పలు ప్రైవేట్, ప్రభుత్వ సంస్థలు డిప్లొమా, డిగ్రీ స్థాయిలో హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సును అందిస్తున్నాయి. ఇంటర్మీడియట్ పూర్తి చేసినవారు మూడు సంవత్సరాల డిప్లొమా ఇన్ హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సు చదవవచ్చు. రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా దీనిలో ప్రవేశం ఉంటుంది. నేషనల్ కౌన్సిల్ ఫర్ హోటల్ మేనేజ్‌మెంట్ అండ్ కేటరింగ్ టెక్నాలజీ,న్యూఢిల్లీ పలు హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సులను అందిస్తోంది. ఈ కోర్సు పూర్తి చేసిన వారికి హోటల్ మేనేజెమెంట్, ఆతిథ్య రంగాల్లో ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయి. చక్కని కమ్యూనికేషన్ స్కిల్స్, మేనరిజం, సేల్స్ పట్ల ఆసక్తి గల యువత ఈ రంగంలో శరవేగంగా అభివృద్ధి చెందవచ్చు. ఈ రంగంలో అనుభవం సంపాదించిన ఔత్సాహికులు సొంత బిజినెస్ ప్రారంభించవచ్చు. వివరాలకు www.nchmt.org వెబ్ సైట్‌ను చూడండి.

టూరిజం ....

విదేశీ మారక ద్రవ్యాన్ని చేకూరుస్తున్న ప్రధాన రంగాల్లో టూరిజం ఒకటి. మన దేశ భౌగోళిక స్థితులు, అంతర్జాతీయ గుర్తింపు పొందిన చారిత్రక సంపద విదేశీ పర్యటకులను ఆకర్షిస్తున్నాయి. ఐటి రంగంలో ఇండియా మంచి స్థితిలో ఉండటంతో పలు బహుళ జాతి సంస్థల తమ కార్యకలాపాలను ఇక్కడ నుండి నిర్వహించడం వల్ల ఆయా సంస్థల ప్రతినిధుల రెగ్యులర్ పర్యటనలు కూడా టూరిజం, హాస్పిటాలిటీ రంగాల అభివృద్ధి ఊపందుకుంటోంది. అందుచేత ఈ రంగంలో శిక్షితులైన గైడ్‌ల అవశ్యకత పెరిగింది. డిమాండ్‌కు తగ్గట్టుగా అనేక సంస్థలు టూరిజం అండ్ హాస్పిటాలిటీలో కోర్సులను నిర్వహిస్తున్నాయి. డిగ్రీ విద్యార్థులకు జాతీయ స్థాయిలో అలీగర్ యూనివర్సిటీ, బెనారస్ యూనివర్సిటీ వంటి పలు ప్రతిష్టాత్మక సంస్థలు ఎంబిఎ టూరిజం అండ్ హాస్పిటాలిటీ, అడ్వాన్స్‌డ్ హోటల్ మేనేజ్‌మెంట్ డిపార్ట్‌మెంట్‌లో సర్టిఫికెట్, డిప్లొమా, గ్రాడ్యుయేట్, పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులను అందిస్తున్నాయి. ఈ కోర్సులు పూర్తి చేసిన వారు ఆతిథేయ రంగంలో ఫ్రంట్ ఆఫీస్/బ్యాక్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్ గానూ, టూరిజం గైడ్‌గానూ అనేక రంగాల్లో ఉపాధి పొందవచ్చు.

లైబ్రరీ సైన్స్

ఇంటర్మీడియట్ పాసైనవారికి లైబ్రరీ సైన్స్‌లో డిప్లొమా, సర్టిఫికెట్ కోర్సులు అందుబాటులో ఉన్నాయి. రాష్ట్ర పబ్లిక్ లైబ్రరీస్ డిపార్ట్‌మెంట్ ఈ కోర్సులను పర్యవేక్షిస్తుంది. శ్రీ కృష్ణ దేవరాయ యూనివర్సిటీ – అనంతపూర్ ఇంటర్మీడియట్ పాసైనవారికి ఆరు నెలల సర్టిఫికెట్ కోర్సును అందిస్తోంది. ఈ కోర్సు పూర్తి చేసిన వారు ప్రభుత్వ గ్రంథాలయాలలో లైబ్రేరియన్ ఉద్యోగానికి అర్హులు. లైబ్రరీ సైన్స్‌లో డిగ్రీ, పీజీ చేస్తే మరిన్ని ఉద్యోగావకాశాలుంటాయి. ఏపీపీఎస్సీ జూనియర్, డిగ్రీ కళాశాలలో లైబ్రేరియన్ పోస్టులను పోటీ పరిక్ష ద్వారా భర్తీ చేస్తోంది.

కంప్యూటర్ కోర్సులు .....

ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఎఐసిటిఇ) డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ ఆధ్వర్యంలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్ అక్రిడిటేషన్ ఆఫ్ కంప్యూటర్ కోర్సెస్ (డిఓఇఎసిసి) అనే సొసైటీని స్థాపించింది. ఇది దేశంలో కంప్యూటర్ కోర్సుల నాణ్యతా ప్రమాణాలను పర్యవేక్షించేందుకు నాలుగు స్థాయిలలో కోర్సులను రూపొం దించింది. అవి A లెవెల్ (ప్రాథమిక స్థాయి) B లెవెల్ (అడ్వాన్స్‌డ్ డిప్లొమా), C లెవెల్ (ఎంసిఎతో సమానమైనది), C లెవెల్ (ఎంటెక్‌తో సమానమైనది). ఈ కోర్సులు పూర్తి చేసిన వారు ప్రభుత్వ సంస్థల నియామాకలకు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. అంతేగాక పలు ప్రైవేట్ సంస్థలు అందిస్తున్న ఎంఎస్ ఆఫీస్, డెస్క్ టాప్ పబ్లిషింగ్ (పేజ్‌మేకర్, ఫొటోషాప్), కంప్యూటర్ హార్డ్‌వేర్ వంటి షార్ట్ టర్మ్ కోర్సుల ద్వారా కూడా మీడియా, సాఫ్ట్‌వేర్, కళాశాలల్లో సంస్థలలో గ్రాఫిక్ డిజైనర్,కంప్యూటర్ ఆపరేటర్, హార్డ్‌వేర్ ఇంజినీర్‌గా స్థిరపడవచ్చు. పార్ట్‌టైమ్ ఉద్యోగం చేస్తూ విద్యార్హతలను మెరుగుపరచుకొని సొంత సంస్థలు స్థాపించి వ్యాపార రంగంలో కూడా రాణించవచ్చు. మరిన్ని వివరాలకు DOEACC సొసైటీ, ఎలక్ట్రానిక్స్ నికేతన్, రెండవ అంతస్థు, 6ఇఎ కాంప్లెక్స్, న్యూ ఢిల్లీ – 110003 చిరునామాను సంప్రదించండి.

ఫారిన్ లాంగ్వేజెస్

సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెంది ప్రపంచం ఒక కుగ్రామంగా మారిన తరుణంలో అనేక దేశాల మధ్య సంబంధాలకు ప్రాధాన్యత పెరిగింది. విద్య, వైద్య, ఆరోగ్యం, శాస్త్రీయ, ఆర్థిక, వాణిజ్య, పర్యాటక రంగాల్లో సంభవిస్తున్న ఆధునిక మార్పులను ప్రపంచ దేశాలు ఇచ్చిపుచ్చుకుంటున్నాయి. ఇతర దేశాల సమాచారాన్ని తెలుసుకోవాలన్నా, స్వదేశంలో మార్పులను విదేశీయులకు తెలియజేయాలన్నా విదేశీ భాషా పరిజ్ఞానం అవశ్యం. దౌత్యం వంటి విషయాల్లో ప్రాచీన కాలం నుండి ఆదరణ పొందుతున్న విదేశీ భాషలకు డిమాండ్ పెరిగింది. సర్టిఫికెట్, డిప్లొమా, డిగ్రీ, పీజీ, పిహెచ్‌డి స్థాయిల్లో అనేక యూనివర్సిటీలు విదేశీ భాషలను అందిస్తున్నాయి. వీటిలో హైదరాబాద్‌లోని ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజ్ యూనివర్సిటీ ఇప్పు ముందువరుసలో ఉంది. ఈ యూనివర్సిటీ అరబిక్, జర్మన్, ఫ్రెంచి, స్పానిష్, ఇంగ్లీష్ వంటి అనేక విదేశీ భాషలను ఆఫర్ చేస్తుంది. ఈ కోర్సులు పూర్తి చేసిన వారు దేశ, విదేశాల్లోని దౌత్య కార్యాలయాల్లో కళ్ళు చెదిరే ప్రారంభ వేతనంతో ఉపాధి పొందవచ్చు. ఇతర భాష ప్రచురణలు ప్రాంతీయ భాషల్లోకి అనువదించే ట్రాన్సలేటర్‌గా ఉపాధి పొందవచ్చు. చారిత్రక ప్రదేశాల పట్ల అవగాహన ఉన్న వ్యక్తులు విదేశీ పర్యాటకులకు గైడ్‌గా వ్యవహరించవచ్చు. ఉస్మానియా యూనివర్సిటీ, బెనారస్ హిందూ యూనివర్సిటీ, జవహర్‌లాల్ నెహ్రూ వర్సిటీ వంటి ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయాలు కూడా విదేశీ భాషలకు చెందిన కోర్సులను అందిస్తున్నాయి. ఇండియన్ ఫారిన్ సర్వీస్ ద్వారా ప్రభుత్వ సర్వీసుల్లో కూడా ప్రవేశించి విదేశీ వ్యవహారాల కార్యదర్శి స్థాయికి ఎదగవచ్చు. బహుళ జాతి సంస్థల్లో ట్రాన్సలేటర్ గా ఉపాధి పొందవచ్చు.

ఫ్యాషన్ టెక్నాలజీ...

ఇటీవల కాలంలో యువత ఫ్యాషన్ టెక్నాలజీ కోర్సులపై మక్కువ చూపిస్తున్నారు. హైదరాబాద్‌లో గల నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ ఇంటర్ విద్యార్థులకు బ్యాచిలర్ ఆఫ్ డిజైన్ కోర్సులను నిర్వహిస్తోంది. దీనిలో యాక్సెసరీస్, ఫ్యాషన్ కమ్యూనికేషన్, టెక్స్‌టైల్ డిజైన్ వంటి పలు స్పెషలైజేషన్లు ఉన్నాయి. ఈ కోర్సులకు సంబంధించి మరింత సమాచారం కోసం హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో గల నిఫ్ట్ క్యాంపస్‌ను సంప్రదించండి. లేదా www.nift.ac.in వెబ్‌సైట్‌ను చూడండి.

ఎన్‌డీఏ,ఎన్‌ఏ...

యుపీఎస్సీ ఎన్‌డిఎ/ఎన్ఎ, స్పెషల్‌క్లాస్ రైల్వే అప్రెంటీస్ ద్వారా ఇంటర్ విద్యార్థులకు ప్రవేశ పరీక్ష నిర్వహించి ఇంజనీరింగ్ విద్య నందించడంతో పాటు ప్రభుత్వ రంగంలో ఉపాధి కల్పిస్తోంది. నేవల్ వింగ్‌లో ఉపాధి కోరుకునే అభ్యర్థులు ఏ గ్రూపుతోనైనా ఇంటర్; ఎన్‌డిఎ, ఎస్సిఆర్ఎలలో ఉపాధి పొందగోరు అభ్యర్థులు మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జక్టులతో ఇంటర్ పూర్తి చేయాలి. ఎన్‌డిఎ, పరీక్షలో అర్హత సాధించిన విద్యార్థులు ఇంజినీరింగ్, సైన్స్, ఆర్ట్స్ కోర్సులను అభ్యసించవచ్చు. త్రివిధ దళాల్లో లెఫ్టినెంట్, సబ్ లెఫ్టినెంట్ హోదాలో ఉపాధి లభిస్తుంది. ఎస్సిఆర్ఎ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన వారు బిట్ మెస్రాలో మెకానికల్ ఇంజినీరింగ్ కోర్సును పూర్తి చేసి రైల్వేలో ఉపాధి పొందుతారు. ఈ సంస్థలు ఎంపికైన అభ్యర్థులకు స్టైఫండ్ కూడా అందిస్తున్నాయి.

ఇంటర్మీడియట్ తర్వాత విద్యావకాశాలు..

కాల్ సెంటర్ ట్రైనింగ్

ఇలీవలికాలంలో కాల్ సెంటర్, బిపిఓ ట్రైనింగ్ బాగా ప్రాచుర్యం పొందాయి. ఇంటర్మీడియట్ అర్హతతోనే ఐదంకెల వేతనం అందిస్తున్న కెరీర్‌లలో కాల్‌సెంటర్లు ముందు వరుసలో ఉన్నాయి. ఇటీవల పట్టణాల్లో నివసిస్తున్న యువత ఎర్నింగ్ అండ్ లెర్నింగ్ కాన్సెప్ట్‌తో ఒక వైపు ఉద్యోగం చేస్తూనే విద్యాభ్యాసం కొనసాగిస్తున్నారు. కాల్ సెంటర్ ఉద్యోగులకు అవసరమైన శిక్షణ ఇచ్చేందుకు హైదరాబాద్‌తోపాటు విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు, తిరుపతి వంటి పట్టణాల్లో కూడా అనేక శిక్షణ సంస్థలు వెలిశాయి. ఆసక్తిగల యువతీయువకులకు శిక్షణతోపాటు ప్లేస్‌మెంట్స్ చూపిస్తున్నాయి..ఇంటర్మీడియట్ అర్హతతో ఆంగ్లభాషా పరిజ్ఞానాన్ని కలిగి కమ్యూనికేషన్ స్కిల్స్ ఉంటే కాల్ సెం టర్ ట్రైనింగ్ ద్వారా ప్రారంభంలోనే నెలకు 20వేల రూపాయల వరకు సంపాదించే అవకాశం ఉంది. స్థానిక భాషతోపాటు మరో భాషలో ప్రావీణ్యం గల వారికి కంపెనీలు ఎక్కువ అవకాశాలు ఇస్తున్నాయి.

టైప్, షార్ట్ హ్యాండ్ కోర్సులు....

నేటి సాంకేతిక యుగంలో ఈ కోర్సులు కనుమరుగవుతున్నప్పటికీ ఈ నైపుణ్యాలు గల అభ్యర్థులకు ఉపాధి అవకాశాలకేమి కొదువ లేదు. స్టాఫ్ సెలక్షన్ కమిషన్, బ్యాంకులు; అనేక ప్రభుత్వ రంగ సంస్థలు డిగ్రీతోపాటు టైపింగ్ హయ్యర్ పూర్తి చేసిన జూనియర్ అసిస్టెంట్లు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు; స్టెనోగ్రాఫర్ ఉద్యోగాలను భర్తీ చేస్తున్నాయి. మీడియా, లీగల్ ఆఫీసులు వంటి ప్రైవేట్ సంస్థలలో కూడా స్టెనోగ్రాఫర్లను నియమించుకుంటున్నాయి. గ్రాడ్యుయేషన్‌తో పాటు కంప్యూటర్ పరిజ్ఞానం గలవారు పలు ప్రైవేటు సంస్థలలో జూనియర్ అసిస్టెంట్ స్థాయి ఉద్యోగాలు మార్కెట్లో విస్తృతంగా ఉన్నాయి. పీజీతోపాటు టైపు, షార్ట్‌హ్యాండ్ కోర్సులను పూర్తి చేసిన వారు ఇంటర్ ఒకేషనల్ కోర్సులలో లెక్చరర్‌గానూ ఉపాధి పొందవచ్చు.

సాధారణ డిగ్రీ కోర్సులు

సాధారణంగా ఇంటర్మీడియట్ పూర్తి చేసిన అభ్యర్థులకు అందుబాటులో ఉండే సాంప్రదాయక కోర్సులు బిఏ, బియస్సీ, బికాం. వీటిలో ప్రతి గ్రూప్‌లో అనేక స్పెషలైజేషన్స్ ఉన్నాయి. సివిల్ సర్వీసెస్, ఏపీపీఎస్సీ,టీఎస్పీఎస్సీ, గ్రూప్ -1, గ్రూప్ - 2 వంటి పోటీ పరీక్షలు రాసి ప్రభుత్వ ఉద్యోగంలో స్థిరపడదామనుకునేవారు ప్రభుత్వ పాలనా శాస్త్రం, చరిత్ర, సోషియాలజీ, ఎకనామిక్స్ వంటి గ్రూప్‌లలో బిఏ చదవడం ఉపయోగకరంగా ఉంటుంది. ఛార్టెడ్ అకౌంటెన్సీ, కంపెనీ సెక్రటరీ వంటి కోర్సుల పట్ల ఆసక్తి గల వారికి బికాం, బికాం కంప్యూటర్ సైన్స్ ఉపయోగకరంగా ఉంటాయి. బియస్సీ కోర్సు చేసినవారు ఐసెట్ వంటి పోటీ పరీక్షల ద్వారా ఎంబిఏ, ఎంసిఏ వంటి ప్రొఫెషనల్ కోర్సులు చేయడం ద్వారా మంచి ఉద్యోగం సాధించ వచ్చు. పరిశోధనా రంగంపట్ల ఆసక్తి గలవారు డిగ్రీ తర్వాత సంబంధితరంగంలో పరిశోధన చేయవచ్చు.

బిఎస్సీ ఎంపిసి విభాగంలో మాథమెటిక్స్, ఫిజిక్స్, కంప్యూటర్ సైన్స్, స్టాటిస్టిక్స్, కెమిస్ట్రీ, ఎలక్ట్రానిక్స్, జియాలజీ, జియోఫిజిక్స్, జియోకెమిస్ట్రీ వంటి సబ్జెక్టులున్నాయి. బైపీసీ విభాగంలో బిఎస్సీలో బోటనీ, జువాలజీ, కెమిస్ట్రీ వంటి సాంప్రదాయ కోర్సులతో పాటు మైక్రోబయాలజీ, జెనిటిక్స్, కంప్యూటర్ అప్లికేషన్స్, బయోకెమిస్ట్రీ, బయోటెక్నాలజీ, కెమికల్ టెక్నాలజీ, డైరీ టెక్నాలజీ, సుగర్ టెక్నాలజీ, ఫోరెన్సిక్ సైన్స్ వంటి ఆధునిక కోర్సులు కూడా ఉన్నాయి.

ఇవేగాక ఈ కింది ప్రత్యేక కోర్సులు కూడా ఉన్నాయి.



★ బయోఇన్‌ఫర్మాటిక్స్
★ హోమ్ సైన్స్
★ న్యూట్రిషన్ మరియు డైటిక్స్
★ డైరీ టెక్నాలజీ అండ్ పౌల్ట్రీ ఫార్మింగ్
★ ఆప్టోమెట్రీ
★ ఫారెస్ట్రీ అండ్ వైల్డ్‌లైఫ్
★ ఫుట్ టెక్నాలజీ
★ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్
★ ఫారెన్సిక్ సైన్స్
★ హార్టికల్చర్
★ ఆడియాలజీ అండ్ స్పీచ్ లాంగ్వేజ్ థెరపీ
★ అగ్రికల్చర్ , ఇతర సంబంధిత రంగాలు
★ ఫిషరీస్ అండ్ ఆక్వాకల్చర్
★ బ్యాచ్‌లర్ ఆఫ్ మెంటల్ రిటార్డేషన్

ఇటీవల బహుళ ప్రాచుర్యం పొందుతున్న కోర్సులు ఇంటిగ్రేటెడ్ కోర్సులు. ప్రస్తుతం ఇంటర్ తర్వాత విద్యార్థుల అభిరుచి మేరకు డిగ్రీ పూర్తి చేసి ఐసెట్, యూనివర్సిటీ సెట్‌ల ద్వారా పీజీ కోర్సులను అభ్యసిస్తున్నారు. ఈ విద్యా విధానాన్ని కొనసాగిస్తూనే ఇంటిగ్రేటెడ్ కోర్సుల పేరుతో ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులకు ప్రవేశపరీక్షల ద్వారా సైన్స్, ఆర్ట్స్, మేనేజ్‌మెంట్ కోర్సులలో పలు యూనివర్సిటీలు ప్రవేశం కల్పిస్తున్నాయి. ఈ ప్రవేశ పరీక్ష ద్వారా ఆర్ట్స్, కామర్స్, సైన్స్ కోర్సులలో పీజీ పూర్తి చేసి అధ్యాపకులుగా స్థిరపడవచ్చు. అభిరుచి గల వారు పరిశోధనా రంగాన్ని ఎంచుకోవచ్చు.

కామర్స్

ప్రస్తుతం గ్లోబలైజేషన్ ఫలితంగా ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెంది కామర్స్ విద్యార్థులకు అవకాశాలు విస్తృతమవుతున్నాయి. ఎంబిఎ, ఎంకామ్‌లకు ప్రధాన అర్హత అయిన బికామ్ లాంటి డిగ్రీ స్థాయి కోర్సులతో పాటు సిఎ, ఐసిడబ్లూఎ లాంటి ఇతర ఉన్నత స్థాయి ప్రొఫెషనల్ కోర్సులు వీరికి అందుబాటులో ఉన్నాయి. ఈ ప్రొఫెషనల్ కోర్సుల వల్ల అతి తక్కువ సమయంలోనే జీవితంలో స్థిరపడవచ్చు. కనుక బికామ్ డిగ్రీతో పాటు CA, ICAI, CS ఓరియంటేషన్‌లో ప్రిపేరవడం మంచిది. కార్పొరేట్ రంగం విస్తరించడంతో మేనేజ్‌మెంట్ కోర్సులకు ఆదరణ పెరిగింది. ఏదైనా డిగ్రీ చేసిన అభ్యర్థులు ఐసెట్ ద్వారా ఎంబిఏ వంటి ప్రొఫెషనల్ కోర్సులు చేసినవారు కార్పొరేట్ కంపెనీలలో మంచి వేతనాలు పొందుతున్నారు. డిగ్రీ స్థాయిలో బ్యాచ్‌లర్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్‌ను మన రాష్ట్రంలో అనేక యూనివర్సిటీలు అందిస్తున్నాయి.

హ్యూమానిటీస్

హ్యూమానిటీస్ అంత బాగా పాపులర్ కానప్పటికీ, ఇంటర్మీడియట్ తర్వాత సాధారణ బిఏ డిగ్రీయే కాకుండా ఇతర కోర్సులను కూడా ఈ విభాగంలో అందిస్తున్నారు. వీటికి క్రేజ్ పెంచేందుకు జర్నలిజం, టూరిజం సబ్జక్టులను వీటిలో పొందుపరుస్తున్నారు. నదులన్నీ సముద్రాల్లో కలుస్తాయి అన్నట్టుగా డిగ్రీ పూర్తి చేసి సివిల్స్ సర్వీసెస్, గ్రూప్-1, 2, ఇతర పోటీ పరీక్షల ద్వారా ప్రభుత్వ ఉద్యోగం సాధించాలంటే హిస్టరీ,పాలిటి, ఎకానమి వంటి సబ్జక్టులపై పట్టు సాధించాల్సిందే. అందుచేత ఈ కోర్సులవైపు ఆసక్తి గల అభ్యర్థులు నిరాశ చెందక తమ కరిక్యులమ్‌తోపాటు కరెంట్ అఫైర్స్, సైన్స్ అండ్ టెక్నాలజీపై దృష్టి సారిస్తే డిగ్రీ పూర్తి చేసిన తర్వాత స్వల్ప వ్యవధిలోనే ప్రభుత్వ ఉద్యోగం సంపాదించవచ్చు. పైమూడు విభాగాల్లో ఎంపిక చేసిన కాలేజీల్లో డిగ్రీ స్థాయిలో జాబ్ ఓరియంటెడ్ వొకేషనల్ సబ్జెక్టులను అంది స్తున్నాయి. ట్రావెల్ అండ్ టూరిజమ్, టీచింగ్, అడ్వర్టైజింగ్, జర్నలిజం, ఫెర్మామింగ్ ఆర్ట్స్, బిజినెస్ మేనేజ్‌మెంట్‌లాంటి పలు ఇతర కోర్సులను చేయవచ్చు.

ఫైన్ ఆర్ట్స్

పెయింటింగ్, సంగీతం, వాస్తుకళ, డ్రామా, డాన్స్ మొదలైన కళలను ఫైన్ ఆర్ట్స్ అంటారు. ప్రాచీన కాలం నుండి ఈ కళలు సమాజంతో అవినాభావ సంబంధాన్ని కలిగి ఉన్నాయి. సృజనాత్మకతతో కూడుకున్న ఈ కోర్సులకు మంచి డిమాండ్ ఉంది. ఈ కోర్సులలో నైపుణ్యం ప్రదర్శించిన సినిమా, మీడియా, యాడ్స్, డ్రామా, ప్రొడక్షన్ విభాగాల్లో అవకాశాలు మెండుగా ఉంటాయి. ఈ కోర్సులను మన రాష్ట్రంలో జవహర్‌లాల్ నెహ్రూ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ, ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర, ఢిల్లీ కాలేజ్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ పద్మావతిమహిళా యూనివర్సిటీ మొదలైన సంస్థలు ఈ కోర్సును అందిస్తున్నాయి.

పారా మెడికల్ కోర్సులు

బ్లడ్ రిపోర్టులు, ఎక్స్ రేలు తీయడం వంటి సేవల ద్వారా వైద్యరంగంలో డాక్టర్‌కు సహకరించేది పారా మెడికల్ స్టాఫ్. పారామెడికల్ బోర్డ్ ఈ కోర్సులను పర్యవేక్షిస్తోంది.

ఇంటర్మీడియట్ తర్వాత పారామెడికల్ కోర్సులు

1. ఫిజియాలజీ
2. నర్సింగ్
3. మెడికల్ లాబ్ టెక్నిషియన్
4. ఆప్టోమెట్రి
5. ఆక్యుపేషనల్ థెరపీ
6. స్పీచ్ థెరపీ
7. డయాలసిస్ టెక్నిషియన్
8. ఆప్థాల్మాక్ అసిస్టెంట్
9. రేడియో థెరపీ టెక్నిషియన్
10. బ్లడ్ బ్యాంకింగ్ టెక్నిషియన్
11. రేడియోగ్రాఫిక్ అసిస్టెంట్
12. డార్క్ రూమ్ అసిస్టెంట్
13. కార్డియాలజీ టెక్నిషియన్
14. కాథ్ లాబ్ టెక్నిషియన్
15. ఇసిజి టెక్నిషియన్
16. రెస్పిరేటరీ థెరపీ
17. మెడికల్ ఇమేజింగ్
18. ఎంపిహెచ్‌డబ్లూ (ఫీమేల్ ట్రైనింగ్ కోర్సు)
19. అనస్థీషియా టెక్నిషియన్
20. డెంటల్ హైజినిస్ట్ అండ్ టెక్నిషియన్
21. ఆడియోమెట్రిక్ ట్రైనింగ్
22. థియేటర్ టెక్నిషియన్
23. హాస్పిటల్ స్టెరిలైజేషన్ మేనేజ్‌మెంట్ అండ్ ఆపరేషన్
24. కార్డియాలజీ పర్‌ఫ్యూజన్ టెక్నిషియన్

ఒకేషనల్, సర్టిఫికెట్ కోర్సులు...

1. కాల్‌సెంటర్ అసిస్టెంట్
2. డిజిటల్ ఫోటోగ్రాఫర్
3. ఈవెంట్ మేనేజ్‌మెంట్ అసిస్టెంట్
4. ఫ్యాషన్ టెక్నాలజీ
5. ఫ్లోరికల్చర్, లాండ్ స్కేపింగ్
6. ఫ్రంట్ ఆఫీసు అసిస్టెంట్
7. హెల్త్ శానిటరీ ఇన్‌స్పెక్టర్
8. హౌస్ కీపింగ్
9. ఇన్సూరెన్స్ ఏజెంట్
10. లైబ్రరీ అండ్ ఇన్‌ఫర్మేషన్ సైన్స్
11. మెకానిక్ కంప్యూటర్ హార్డ్‌వేర్
12. మెడికల్ లాబోరేటరీ టెక్నిషియన్
13. నెట్‌వర్క్ టెక్నిషియన్
14. ఫిజియోథెరపీ టెక్నిషియన్ (రేడియో డయాగ్నిసిస్)
15. టూరిస్ట్ గైడ్
16. డెస్క్ టాప్ పబ్లిషింగ్ ఆపరేటర్
17. కంప్యూటర్ ఆపరేటర్ అండ్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్
18. స్టెనోగ్రఫీ (ఇంగ్లీషు)
19. సెక్రటేరియల్ ప్రాక్టీస్
20. పైలెట్ లైసెన్స్
21. జెమాలజీ

కోర్సుల ఎంపికలో జాగ్రత్తలు

కోర్సుల ఎంపికలో అభ్యర్థులు ముఖ్యంగా మూడు విషయాల పట్ల శ్రద్ధ వహించాలి. అవి

1) **అభిరుచి** :- అభ్యర్థి కోర్సు ఎంపికలో తన అభిరుచికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి.
2) **అవకాశాలు** : - అభ్యర్థి ఎంపిక చేసుకునే కోర్సుకు గల ప్రస్తుత, భవిష్యత్ అవకాశాలను అంచనా వేయాలి.
3) **ఆర్థిక స్థితి** :- చివరిగా అభ్యర్థి ఆర్థిక స్థితిని కూడా దృష్టిలో ఉంచుకొని కోర్సును ఎంపిక చేసుకోవాలి. ప్రభుత్వ రియంబర్స్‌మెంట్, బ్యాంకు రుణాల ద్వారా చాలా వరకు అభ్యర్థులు ఆర్థిక అడ్డంకులను అధిగమించవచ్చు.

విద్యార్థులు తమ అభిరుచిని బట్టి సరైన కోర్సును ఎం పిక చేసుకొని అంకిత భావంతో కృషి చేస్తే బంగారు భవిష్యత్తును సొంతం చేసుకోవచ్చు.

- డా॥ వి. సతీష్

విద్య, ఉద్యోగ సమాచారం

UPSC ఇండియన్ ఎకనామిక్ సర్వీసెస్ పరీక్ష

యూపీఎస్సీ ఇండియన్ ఎకనామిక్ సర్వీస్, ఇండియన్ స్టాటిస్టికల్ సర్వీస్‌లలో జూనియర్ టైం స్కేల్ ఆఫీసర్ల భర్తీకై ఐఈఎస్ 24 పరీక్ష నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ ద్వారా 48 ఖాళీలు భర్తీ చేస్తారు. వీటిలో ఎకనామిక్ సర్వీస్ లో 18, ఇండియన్ స్టాటిస్టికల్ సర్వీస్‌లో 30 ఖాళీలు భర్తీ చేస్తారు.
దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
చివరితేదీ: 30-4-2024
పరీక్ష తేదీ: 21-6-2024
వెబ్‌సైట్: https://upsc.gov.in

ఐఐటీలలో కొత్త కోర్సులు

దేశంలోనే అత్యున్నత విద్యాసంస్థలైన ఐఐటీలు 2024-25 విద్యాసంవత్సరంలో పలు నూతన కోర్సులను అందుబాటులోకి తెస్తున్నాయి. ఈ కోర్సులు, సీట్ల సంఖ్య పెంపుదలతో వచ్చే విద్యాసంవత్సరంలో 4 వేల వరకు సీట్ల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నది. ఇంజినీరింగ్ ఫిజిక్స్ పేరుతో నూతన బీటెక్ డిగ్రీని ఐఐటీ తిరుపతి అందుబాటులోకి తీసుకువస్తోంది. 2024-25 విద్యా సంవత్సరంలో ఈ కోర్సుకు 10 సీట్లు కేటాయించారు. డిమాండ్‌ను బట్టి సీట్ల సంఖ్యను పెంచుతారు. ఐఐటీ బాంబే క్వాంటం సైన్స్ అండ్ టెక్నాలజీ కోర్సును ప్రవేశ పెట్టనున్నది. ఈ-మొబిలిటీ, మెడికల్ ఇంజినీరింగ్, సస్టైనబిలిటీ (సుస్థిరాభివృద్ధి) కోర్సులను ఐఐటీ మద్రాస్ వచ్చే విద్యాసంవత్సరం నుంచి అందుబాటులోకి తేనున్నది. ఐఐటీ మద్రాస్‌లో సస్టైనబిలిటీ (సుస్థిరాభివృద్ధి) కోర్సును మైనర్‌గా ప్రవేశపెట్టారు. జర్మనీ యూనివర్సిటీ సహకారంతో వాటర్ సెక్యూరిటీ అండ్ గ్లోబల్ చేంజ్ కోర్సునూ జాయింట్ మాస్టర్స్ ప్రోగామ్‌గా ప్రారంభించ నున్నారు. ఐఐటీ హైదరాబాద్‌లో ఇంటర్ డిసిప్లినరీ పీహెచ్‌డీ కోర్సుల్లో కొలాబరేటివ్ రీసెర్చ్‌కు ప్రాధాన్యం ఇస్తున్నారు.

జాతీయ స్థాయిలోని ఐఐటీల్లో ఇప్పటివరకు 17,385 సీట్లు ఉన్నాయి. మరో 7,456 సీట్లు ఎన్ఐటీల్లో అందు బాటులో ఉన్నాయి. ఖరగ్‌పూర్‌లో 1,869, వారణాసిలో 1,589, బాంబేలో 1,356, రూర్కీలో 1,353, హైదరా బాద్‌లో 595 సీట్లు ఉన్నాయి. కొత్త సీట్లు చేరడంతో మరింత మందికి సీట్లు అందుబాటులోకి వస్తాయి.

తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాలు ఈ నెల 22 న

తెలంగాణలో ఫిబ్రవరి 28 నుంచి మార్చి 19 వరకు జరిగిన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు సంబంధించిన ఫలితాలు ఈ నెల 22వ తేదీ విడుదల కానున్నాయి. ఇప్పటికే పరీక్షలకు సంబంధించిన జవాబు పత్రాల మూల్యాంకనం పూర్తైంది. ఆన్‌లైన్‌లో మార్కుల ఎంట్రీకి సంబంధించిన ప్రాసెస్ జరుగుతోంది.

UPSC కంబైన్డ్ మెడికల్ సర్వీసెస్ పరీక్ష

యూపీఎస్సీ వివిధ విభాగాలలో మెడికల్ ఆఫీసర్ల భర్తీకై సీడీఎస్ - 24 పరీక్ష నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ ద్వారా 827 ఖాళీలు భర్తీ చేస్తారు.

దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
చివరితేదీ: 30-4-2024
పరీక్ష తేదీ: 14-7-2024
వెబ్‌సైట్: https://upsc.gov.in

ఏపీ ఇంటర్ పరీక్షల ఫలితాలు ..

ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ ఫస్ట్, సెకండ్ ఇయర్ ఫలితాలు ఏప్రిల్ 12 విడుదలైనాయి. మార్చి 1 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించిన పరీక్షలలలో మొత్తం 9,99,698 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో 67 శాతం, సెకండ్ ఇయర్‌లో 78 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఫస్ట్ ఇయర్‌లో మొత్తం 4,61,273 మంది పరీక్షలకు విద్యార్థులు హాజరవగా, వారిలో 3,10,875 మంది విద్యార్థులు ఉత్తీర్ణత పొందారు. సెకండ్ ఇయర్‌లో మొత్తం 3,93,757 మంది విద్యా ర్థులు పరీక్షలకు హాజరవగా, వీరిలో 3,06,528 మంది ఉత్తీర్ణత పొందారు. ఒకేషనల్ ఫస్ట్ ఇయర్‌లో 38,483 మంది పరీక్షలకు హాజరవగా, వారిలో 23,181 మంది విద్యార్థులు ఉత్తీర్ణత పొందారు. ఒకేషనల్ సెకండ్ ఇయర్ పరీక్షకు 32,339 మంది హాజరవగా, 23,000 మంది విద్యార్థులు ఉత్తీర్ణత పొందారు.

మే 24వ తేదీ నుంచి జూన్ 1వ తేదీ వరకు ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తారు. రోజుకు రెండు షిఫ్టుల్లో పరీక్షలు జరగనున్నాయి. మొదటి షిఫ్ట్ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, సెకండ్ షిఫ్ట్ మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ఉంటుంది. ఫెయిల్ అయిన విద్యార్థులతోపాటు ఇంప్రూవ్‌మెంట్‌కు కూడా ఈ పరీక్షలు రాయవచ్చు. సప్లిమెంటరీ ప్రాక్టికల్ పరీక్షలు మే 1 నుంచి 4వ తేదీ జరుగుతాయి.

ఇంటర్ సప్లమెంటరీ పరీక్షల ఫీజు వివరాలు ఇలా ఉన్నాయి. రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు ఏప్రిల్ 18 నుంచి 24 వరకు ఫీజు చెల్లించవచ్చు. ఆన్సర్ షీట్ రీ-వెరిఫికేషన్‌కు రూ.1300, ఆన్సర్ షీట్ రీ-కౌంటింగ్‌కు రూ.260 ఫీజు చెల్లించాలి.

జేఈఈ మెయిన్ ప్రాథమిక ఆన్సర్ 'కీ' విడుదల.

జేఈఈ మెయిన్ సెషన్ 2 పరీక్ష ప్రాథమిక ఆన్సర్ 'కీ' విడుదలైంది. పరీక్షకు హాజరైన అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌లో అప్లికేషన్ నంబర్, పుట్టిన తేదీ వివరాలను నమోదు చేసి ఆన్సర్ కీని చెక్ చేసుకోవచ్చు. ఏప్రిల్ 4, 5, 6, 8, 9, 12 తేదీల్లో దేశవ్యాప్తంగా 319 కేంద్రాల్లో పరీక్ష జరిగింది. జేఈఈ మెయిన్ తుది విడత పేపర్ 1 ప్రిలిమినరీ రాత పరీక్ష సమాధాన ఆన్సర్ 'కీ'ని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసింది. ప్రాథమిక ఆన్సర్ కీతో పాటు రెస్పాన్స్ షీట్‌లనూ కూడా ఎన్టీయే అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది.

సీయూఈటీ పీజీ 2024 ఫలితాలు

కామన్ యూనివర్సిటీ ఎంట్రన్స్ టెస్టు (సీయూఈటీ పీజీ 2024) పీజీ 2024 ఫలితాలు విడుదలయ్యాయి. ఏప్రిల్ 12 ఫలితాలు కూడా విడుదలయ్యాయి. అభ్య ర్థులు తమ అప్లికేషన్ నెంబర్, పుట్టిన తేదీ వివరాలు నమోదు చేసుకొని ఫైనల్‌కీ, ఫలితాలను https://pgcuet.samarth.ac.in వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. దేశ వ్యాప్తంగా పలు పరీక్ష కేంద్రాల్లో మొత్తం 157 సబ్జెక్టుల్లో మార్చి 11వ తేదీ నుంచి 28వ తేదీ వరకు పరీక్షలు జరిగాయి. ఈ ప్రవేశ పరీక్షలో వచ్చిన ర్యాంకు ఆధారంగా దేశవ్యాప్తంగా ఉన్న సెంట్రల్ యూనివర్సిటీ లతోపాటు కేంద్రం ఆధ్వర్యంలో నడుస్తున్న విద్యాసంస్థలు, రాష్ట్ర స్థాయి యూనివర్సిటీలు, డీమ్డ్ యూనివర్సిటీలు, ప్రైవేటు విద్యాసంస్థలు అనుబంధ కాలేజీల్లో పీజీ కోర్సుల్లో ప్రవేశం కల్పిస్తారు. ఈ ప్రవేశ పరీక్షను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహిస్తుంది. మొత్తం 157 సబ్జెక్టుల్లో పరీక్షను నిర్వహించారు. దేశ వ్యాప్తంగా ఈ పరీక్షకు 4.62 లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకోగా.. మొత్తం 75.14 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు.

జులై 28న ఏపీపీఎస్సీ గ్రూపు 2 మెయిన్స్ పరీక్ష

ఏపీపీఎస్సీ గ్రూప్ 2 ప్రిలిమ్స్ 2024 పరీక్ష ఫలితాలు ఏప్రిల్ 10న కమిషన్ విడుదల చేసింది. పరీక్షలకు హాజరైన అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌లో ఫలితాలను చెక్ చేసుకోవచ్చు. రాష్ట్రంలోని వివిధ శాఖలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఖాళీగా ఉన్న మొత్తం 899 గ్రూప్ 2 ఉద్యోగాల భర్తీకి ఏపీపీఎస్సీ ప్రకటన వెలువరించింది. ఇందుకు సంబంధించి ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ డిసెంబర్ 21 నుంచి జనవరి 17 వరకు కొనసాగింది. ప్రిలిమినరీ పరీక్షలను ఫిబ్రవరి 25న ఏపీపీఎస్సీ నిర్వహించిన సంగతి తెలిసిందే. ఏపీపీఎస్సీ గ్రూప్ 2



మెయిన్స్ పరీక్షలు జులై 28న నిర్వహించనున్నట్లు కమిషన్ స్పష్టం చేసింది.

సెప్టెంబరు లో ఏపీపీఎస్సీ గ్రూప్1 మెయిన్స్ పరీక్ష

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-1 ప్రిలిమ్స్ ఫలితాలు ఏప్రిల్ 12 విడుదల చేసింది. గ్రూప్1 ప్రిలిమినరీ పరీక్షకు మొత్తం 1,48,881 మంది అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోగా, వారిలో 1,26,068 మంది అంటే 84.67శాతం మంది హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకున్నారు. వీరిలో 91,463 మంది మాత్రమే పరీక్షకు హాజరయ్యారు. 1:50 చొప్పున పరీక్ష రాసిన వాళ్లలో 4,496 మంది అభ్యర్థులు మెయిన్స్‌కు అర్హత సాధించారు. వీరితోపాటు గ్రూప్ 1 ఫలితాల్లో ట్యాంపరింగ్, ఓఎంఆర్ షీట్‌పై బుక్‌లెట్ సీరియల్ నంబర్లు లేకపోవడం, మల్టిపుల్ బుక్‌లెట్ సిరీస్ నంబర్లు నమోదు చేయడం వంటి వివిధ కారణాల వల్ల 567 మంది అభ్యర్థులు రిజెక్ట్ అవగా వారి వివరాలను కూడా కమిషన్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. గ్రూప్ 1 ఫలితాలతోపాటు పేపర్ 1, 2లకు సంబంధించిన తుది ఆన్సర్ 'కీ'లను కూడా ఏపీపీఎస్సీ విడుదల చేసింది. మొత్తం 81 గ్రూప్ 1 పోస్టుల భర్తీకి ఏపీపీఎస్సీ ఈ నియామక ప్రక్రియను చేపడుతోంది. మెయిన్స్ పరీక్షలు సెప్టెంబరు 2 నుంచి 9 వరకు నిర్వహిస్తారు.

అగ్నివీర్ రాత పరీక్ష తేదీలు విడుదల

2024-25 సంవత్సరానికి సంబంధించి అగ్నిపథ్ స్కీం కింద అగ్నివీరుల నియామకాలకు సంబంధించిన రాత పరీక్షల తేదీలను ఇండియన్ ఆర్మీ విడుదల చేసింది. ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీస్ జోన్ల వారీగా ఈ పరీక్షలను నిర్వహిస్తారు. తెలుగు రాష్ట్రాల్లో సికింద్రాబాద్, వైజాగ్, గుంటూరు నగరాల్లో ఆర్మీ నియామక ర్యాలీని నిర్వహిస్తారు. ఇందులో అర్హత సాధించిన అభ్యర్థులకు దేశ వ్యాప్తంగా పలు పరీక్ష కేంద్రాల్లో ఏప్రిల్ 22, 23, 24, 25, 29, 30, మే 2, 3 తేదీల్లో ఆన్‌లైన్ విధానంలో రాత పరీక్షలు నిర్వహించనున్నారు. రాత పరీక్షకు సంబంధించిన అడ్మిట్‌కార్డులు త్వరలో విడుదల కానున్నాయి. రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు శారీరక సామర్థ్య పరీక్షలు, మెడికల్ టెస్టులు నిర్వహిస్తారు. ఎంపికైన వారిని అగ్నివీర్ జనరల్ డ్యూటీ, అగ్నివీర్ టెక్నికల్, అగ్నివీర్ ఆఫీస్ అసిస్టెంట్, స్టోర్ కీపర్ టెక్నికల్, అగ్నివీర్ ట్రేడ్స్‌మ్యాన్ కేటగిరీల్లో పోస్టులను భర్తీ చేస్తారు. సెలక్షన్ ప్రాసెస్‌లో అర్హత సాధించిన వారిని నాలుగేళ్ల సమయానికి అగ్నివీరులుగా ఎంపిక చేస్తారు.

తెలంగాణ ఆర్టీసీలోలో 3,035 ఉద్యోగాల భర్తీ

తెలంగాణ ఆర్టీసీలో మూడువేలకు పైగా ఖాళీలు భర్తీచేస్తున్నారు. రాష్ట్రంలో మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తుండటంతో ఆర్టీసీలో ప్రయాణికుల సంఖ్య భారీగా పెరుగుతోంది. ప్రయాణి కుల రద్దీ నేపథ్యంలో మరో 2000 కొత్త బస్సులు కొనుగోలుకు ఆర్టీసీ ప్రణాళికలు రూపొందించింది. మరోవైపు ఉద్యోగుల రిటైర్మెంట్లు పెరిగాయి. ఈ క్రమంలో సిబ్బంది అవసరం పెరగటం, ఇప్పటికే సంస్థలో భారీగా ఖాళీలుండటంతో మూడువేలకు పైగా ఖాళీలు భర్తీచేస్తున్నారు. ప్రస్తుతం సంస్థలో ఫిబ్రవరి నాటికి వివిధ విభాగాల్లో 9,691 ఖాళీలున్నాయి.

టీఎస్‌పీఎస్సీ అగ్రికల్చర్ ఆఫీసర్ పోస్టుల ఫలితాలు

తెలంగాణ అగ్రికల్చర్ అండ్ కోఆపరేషన్ విభాగంలో 148 అగ్రికల్చర్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి సంబంధించిన ఎంపిక ఫలితాలను టీఎస్‌పీఎస్సీ విడుదల చేసింది. టీఎస్‌పీఎస్సీ కమిషన్ అధికారిక వెబ్‌సైట్‌లో సర్టిఫికేట్ వెరిఫికేషన్‌కు ఎంపికైన అభ్యర్థుల జాబితాను అందు బాటులో ఉంచింది. అభ్యర్థులు వారివారి హాల్‌టికెట్ నెంబర్ల ఆధారంగా ఫలితాలను చెక్ చేసుకోవచ్చు. ఫిబ్రవరి 17వ తేదీన అగ్రికల్చర్ ఆఫీసర్ పోస్టులకు సంబంధించి జనరల్ ర్యాంకు మెరిట్ జాబితాల (జీఆర్ఎల్)ను టీఎస్‌పీఎస్సీ విడుదల చేసింది.

తెలంగాణ లా సెట్ గడువు పెంపు

తెలంగాణ రాష్ట్రంలో లా కాలేజీల్లో న్యాయ విద్య కోసం నిర్వహించే ప్రవేశ పరీక్ష లా సేట్ గడువును పొడగించారు. తొలుత ప్రకటించిన గడువు ఏప్రిల్ 15వ తేదీతో ముగిసింది. అభ్యర్థుల వినతి మేరకు మరో 10 రోజులు దరఖాస్తుకు అవకాశం ఇచ్చారు. ఆలస్య రుసుము లేకుండా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు. మూడేళ్ల లా, ఐదేళ్ల ఎల్ఎల్‌బీ, రెండేళ్ల ఎల్ఎల్ఎం కోర్సులకు ప్రవేశ పరీక్ష జూన్ 3వ తేదీన నిర్వహిస్తారు.

TS TET అప్లికేషన్ ఎడిట్ ఆప్షన్

తెలంగాణలో టెట్ పరీక్షకు దరఖాస్తు చేసిన అభ్యర్థులు ఇప్పటికే సమర్పించిన దరఖాస్తులో ఏమైనా తప్పులు ఉంటే సవరించుకునే అవకాశాన్ని కల్పిస్తూ వెబ్‌సైట్‌లో ఎడిట్ ఆప్షన్ అందుబాటులోకి తీసుకొ చ్చింది. ఏప్రిల్ 11 నుంచి ఈ ఎడిట్ ఆప్షన్ అందు బాటులోకి వచ్చింది. ఎడిట్ అవకాశం ఒక్కసారి మాత్రమే ఇచ్చారు. అంటే అభ్యర్థి అప్లికేషన్ ఒక్కసారి కనుక ఎడిట్ చేసి సబ్మిట్ చేస్తే మళ్లీ ఎడిట్ చేసుకునే అవకాశం ఉండదు. ఇక TS TET పరీక్షలు మే 20వ తేదీన మొదలై జూన్ 3వ తేదీ వరకు జరుగుతాయి.

TSPSC Group-I Group-II Exams తెలంగాణా జాగ్రఫీ

1. క్రింది వానిలో తెలంగాణ రాష్ట్రంలో జాతీయ పార్కు కానిది ఏది?
1. జవహర్‌లాల్ నెహ్రూ జూలాజికల్ పార్కు
2. మహావీర్ హరిత వనస్థలి
3. మృగవణి జాతీయ పార్కు
4. కాసు బ్రహ్మానందరెడ్డి పార్కు

2. క్రింది వాటిని జతపరుచుము

వన్యప్రాణుల అభయారణ్యం	ప్రత్యేకత
1. కవ్వాల్	ఎ. దయ్యం వాగు
2. శివ్వారం	బి. క్రిష్ణజింక
3. ప్రాణహిత	సి. బురదనేల మొసళ్ళు
4. ఏటూరు నాగారం	డి. టైగర్

1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3. 1-సి, 2-డి, 3-బి, 4-ఎ
4. 1-బి, 2-డి, 3-ఎ, 4-సి

3. తెలంగాణ రాష్ట్రంలో లేని టైగరు రిజర్వు ఏది?
1. కవ్వాల్ టైగర్ రిజర్వు
2. నాగార్జున సాగర్ టైగర్ రిజర్వు
3. అమ్రాబాద్ టైగర్ రిజర్వు
4. శ్రీశైలం టైగర్ రిజర్వు

4. క్రింది వాటిని జతపరుచుము

పార్కు	ప్రాంతాలు
1. పిల్లల మర్రి జింకలు	ఎ. కరీంనగర్
2. కిన్నెరసాని జింకలు	బి. మహబూబ్ నగర్
3. ఎల్.ఎమ్.డి. జింకలు	సి. రంగారెడ్డి
4. సంఘీ జింకలు	డి. కొత్తగూడెం

1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3. 1-బి, 2-డి, 3-ఎ, 4-సి
4. 1-సి, 2-డి, 3-ఎ, 4-బి

5. క్రింది వాటిని పరిశీలింపుము
ప్రతిపాదన (ఎ) - నెహ్రూ జూలాజికల్ పార్కుని హైదరాబాద్‌లో 1963లో ఏర్పాటు చేసారు.
కారణం (ఆర్) - ఒక భౌగోళిక ప్రాంతంలో అంతరించిపోయే ప్రమాదంలో ఉన్న జీవులను వాటి సహజసిద్ధ పరిసరాలకు సంరక్షించబడటాన్ని ఆవాసేతర రక్షణ అంటారు.
1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవి. (ఎ)కి (ఆర్) సరియైన వివరణ.
2. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ కాదు.
3. (ఎ) నిజమైనది కాని (ఆర్) నిజమైనది కాదు.
4. (ఎ) నిజమైనది కాదు, (ఆర్) నిజమైనది.

6. క్రింది వాటిలో సరైన ప్రవచనాలను పరిశీలింపుము
ఎ.1973 ఏప్రిల్ 1న ప్రాజెక్టు టైగర్‌ను ప్రారంభించారు.
బి. తెలంగాణలోని మొత్తం పులుల సంఖ్య -26
సి. మే-22న అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవంగా పాటిస్తారు.
డి. తెలంగాణలో మొత్తం 3 జాతీయపార్కులున్నాయి.
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ, బి మరియు సి 4. ఎ,బి,సి మరియు డి

7. క్రింది వాటిని జతపరుచుము
1. కాకతీయ జూలాజికల్ పార్కు ఎ. పెద్దపల్లి
2. జవహర్‌లాల్ నెహ్రూ టూరిస్టు కాంప్లెక్స్ బి. హైదరాబాద్
3. నెహ్రూ జూలాజికల్ పార్కు సి. మేడ్చల్
4. కేశోరాం సిమెంట్ (జింకల పార్కు)డి. వరంగల్
1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3. 1-సి, 2-డి, 3-బి, 4-ఎ
4. 1-బి, 2-డి, 3-ఎ, 4-సి

8. క్రింది వానిలో సరైన అంశాలను పరిశీలింపుము.
ఎ. ప్రాణహిత అభయారణ్యం మంచిర్యాల జిల్లాలో ఉన్నది. బి. ఇది 1980 సం.లో స్థాపించారు.
సి. చింకారా, తాబేళ్ళు, కృష్ణజింక, పులి, చిరుతపులి జంతువుల సముదాయం ఉన్నాయి.
డి. ఇది అంతరించే దశలో ఉన్నది.
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి మరియు డి

9. క్రింది వాటిని జతపరుచుము
1. అమ్రామాబాద్ పులుల సంరక్షణ కేంద్రం ఎ. 1978
2. కవ్వాల్ అభయారణ్యం బి. 1965
3. పోచారం అభయారణ్యం సి. 1952
4. కిన్నెరసాని అభయారణ్యం డి. 1977
1. 1-ఎ, 2-సి, 3-బి, 4-డి
2. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
4. 1-బి, 2-డి, 3-ఎ, 4-సి

10. మృగవని జాతీయ పార్కు ఎక్కడ ఉంది?
1. చిలుకూరు 2. చేవేళ్ళ
3. మొయినాబాద్ 4. పెద్దమంగళారం

11.క్రింది వానిలో సరికానిది గుర్తించండి
1. లంజమడుగు మొసళ్ళ సంరక్షణ కేంద్రం శివ్వారులో ఉన్నది.
2. పాకాల మొసళ్ళ సంరక్షణ కేంద్రం - మహబూబాబాద్‌లో ఉన్నది.
3. సంగారెడ్డి జిల్లాలో మంజీర (మూగర్ మొసళ్ళు) ఉన్నాయి.

తెలంగాణ పార్కులు (జీవవైవిధ్యము)

4. నల్గొండ జిల్లాలో నాగార్జున సాగర్ వద్ద మొసళ్ళ సంరక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసారు.

12. క్రింది వాటిని పరిశీలింపుము
ప్రతిపాదన (ఎ) - ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా బయోడైవర్సిటీ పార్కును రాయదుర్గంలో ఏర్పాటు చేసారు.
కారణం (ఆర్) - జీవ వనరులను సక్రమ విధానంలో సక్రమంగా వాడుకోవటానికి ఉద్దేశించినది.
1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవి. (ఎ)కి (ఆర్) సరియైన వివరణ.
2. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ కాదు.
3. (ఎ) నిజమైనది కాని (ఆర్) నిజమైనది కాదు.
4. (ఎ) నిజమైనది కాదు, (ఆర్) నిజమైనది.

13.క్రింది వానిలో సరైన ప్రవచనాలను పరిశీలింపుము
ఎ. అమ్రాబాద్ అటవీ కేంద్రంలో ఫరహాబాద్ ఫారెస్ట్ టైగర్ జోన్‌ను సఫారీ కోసం ఉపయోగిస్తున్నారు.
బి. అనంతగిరి అడవులను రాష్ట్ర ఔషధ అభయారణ్యంగా గుర్తించడానికి ప్రతిపాదనలు చేస్తున్నది.
సి. తెలంగాణ ఊటీగా అనంతగిరి కొండలను పేర్కొంటారు.
డి. దేశంలో అతిపెద్ద పులుల అభయారణ్యం అమ్రాబాద్ పులుల అభయారణ్యం.
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి మరియు డి

14. క్రింది వాటిని జతపరుచుము

ప్రత్యేకత	వన్యమృగ సంరక్షణ కేంద్రాలు
1. నాలుగు కొమ్ముల జింక	ఎ. పాకాల
2. మనుబోతులు (నీల్‌గాయ్)	బి. మంజీరా
3. మగ్గర్ మొసళ్ళు	సి. కవ్వాల్
4. అడవి దున్నలు	డి. పోచారం

1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2. 1-బి, 2-డి, 3-సి, 4-ఎ
3. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
4. 1-సి, 2-డి, 3-బి, 4-ఎ

15.అమ్రాబాద్ పులులఅభయారణ్యం ఏ జిల్లాలో ఉంది?
1. మహబూబ్‌నగర్ - నల్గొండ జిల్లాల సరిహద్దులో
2. నాగర్‌కర్నూల్ - నల్గొండ జిల్లాల సరిహద్దులో
3. వనపర్తి - నల్గొండ జిల్లాల సరిహద్దులో
4. జోగులాంబ గద్వాల - నల్గొండ జిల్లాల సరిహద్దులో

16.తెలంగాణ బయోడైవర్సిటీ బోర్డు ఏర్పాటు చేయబడిన సంవత్సరం
1. 2014 2. 2010 3. 2008 4. 2016

17. అచ్చంపేట, నాగార్జునసాగర్ అటవీ డివిజన్‌లు క్రింది పరిధిలోకి వస్తాయి.
1. కవ్వాల్ పులులు అభయారణ్యం
2. నాగార్జున సాగర్ - శ్రీశైలం అభయారణ్యం
3. ఫరహబాద్ ఫారెస్ట్ - టైగర్ జోన్
4. అమ్రాబాద్ పులుల అభయారణ్యం

18.విజయవిహార్ జింకల పార్కు ఏ జిల్లాలో ఉన్నది?
1. మెదక్ - నిజామాబాద్ 2. మెదక్ - కామారెడ్డి
3. నాగార్జున సాగర్ - నల్గొండ
4. హైదరాబాద్ - రంగారెడ్డి

19. క్రింది వాటిని పరిశీలింపుము
ప్రతిపాదన (ఎ) - ఆవాసాంతర రక్షణ ప్రాంతాలుగా వన్య మృగ సంరక్షణ కేంద్రాలు, జాతీయ పార్కులు, జీవావరణ కేంద్రాలుగా ఉంటుంది.
కారణం (ఆర్) - ఒక భౌగోళిక ప్రాంతంలో అంతరించిపోయే ప్రమాదంలో ఉన్న జీవులను అదే సహజ పరిసరాలలో సంరక్షించడాన్ని ఆవాసాంతర రక్షణ అంటారు.
1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవి. (ఎ)కి (ఆర్) సరియైన వివరణ.
2. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ కాదు.
3. (ఎ) నిజమైనది కాని (ఆర్) నిజమైనది కాదు.
4. (ఎ) నిజమైనది కాదు కాని (ఆర్) నిజమైనది.

20. క్రిందివాటిని జతపరుచుము

సంరక్షణ కేంద్రం	ప్రాంతం
1. పాకాల అభయారణ్యం	ఎ. పెద్దపల్లి-మంచిర్యాల
2. పోచారం అభయారణ్యం	బి. వరంగల్ - మహబూబాబాద్
3. శివారం అభయారణ్యం	సి.మంచిర్యాల-నిర్మల్
4. కవ్వాల్ అభయారణ్యం	డి. మెదక్ - కామారెడ్డి

1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2. 1-బి, 2-డి, 3-ఎ, 4-సి
3. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
4. 1-బి, 2-డి, 3-సి, 4-ఎ

21.క్రింది వాటిలో సరైన అంశాలను గుర్తించండి.
ఎ. అమ్రాబాద్ పులుల అభయారణ్యంను 2015 ఫిబ్రవరి 7న తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది.
బి. ఇది నాగార్జున సాగర్ - శ్రీశైలం అభయారణ్యం కింద ఉండేది.
సి. ఇది నల్లమల అటవీ ప్రాంతంలోనే ఉండేది.
డి. అచ్చంపేట అభయారణ్యం ఈ ప్రాంతంలోనే ఉన్నాయి.
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి మరియు డి

22. క్రింది వానిలో సరికాని జత ఎంపిక చేయండి
1. కాసు బ్రహ్మానందరెడ్డి - సంరక్షణ కేంద్రం
2. ఆలీ సాగర్ - జింకల పార్కు
3. మహవీర్ - ఇది తెలంగాణ అతిపెద్ద జాతీయ పార్కు
4. మృగవని - రక్తపింజర, పైథాన్

23. రాజీవ్‌గాంధీ జింకల పార్కు ఎక్కడ కలదు?
1. మహబూబ్‌నగర్ 2. భద్రాద్రి, కొత్తగూడెం
3. కరీంనగర్ 4. మేడ్చల్

24.క్రింది వానిలో సరైన అంశాలను గుర్తించండి.
ఎ. పిల్లలమర్రి అనేది ఒక పెద్ద మర్రిచెట్టు
బి. ఈ మర్రివృక్షం పరిమాణంలో భారతదేశంలోనే మూడవది.
సి. ఇక్కడే జింకల పార్కు ఉన్నది.
డి. ఇది మహబూబ్‌నగర్ జిల్లాలో ఉన్నది.
1. సి మరియు డి 2. ఎ మరియు సి
3. ఎ,సి మరియు డి 4. ఎ,బి,సి మరియు డి

25. క్రింది వాటిని జతపరుచుము
1. తెలంగాణలో అతిపెద్ద జాతీయ పార్కు ఎ. వనవిజ్ఞాన కేంద్రం
2. తెలంగాణ అతిపెద్ద పులుల అభయారణ్యం బి. అనంతగిరి
3. తెలంగాణ రాష్ట్ర ఔషధ అభయారణ్యం సి. అమ్రాబాద్
4. తెలంగాణ జూలాజికల్ పార్కు డి. మహవీర్
1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3. 1-డి, 2-సి, 3-ఎ, 4-బి
4. 1-బి, 2-డి, 3-ఎ, 4-సి

26. పాలపిట్ట సైక్లింగ్ పార్కు ఎక్కడ కలదు?
1. బోటానికల్ గార్డెన్స్ - మాదాపూర్
2. మహవీర్ హరిత వనస్థలి పార్కు, రంగారెడ్డి
3. కాసు బ్రహ్మానందరెడ్డి జాతీయ పార్కు, హైదరాబాద్
4. మృగవని జాతీయ పార్కు - రంగారెడ్డి

27.కవ్వాల్ టైగర్ రిజర్వ్‌కు ఆనుకొని (సరిహద్దు) ఉన్న టైగర్ రిజర్వ్‌లు ఏవి?
1. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ - నాగార్జున సాగర్ టైగర్ రిజర్వు
2. శ్రీశైలం టైగర్ రిజర్వ్ - తడోబా టైగర్ రిజర్వు
3. తడోబా అంధేరి టైగర్ రిజర్వ్ - ఇంద్రావతి టైగర్ రిజర్వు
4. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ - ఇంద్రావతి టైగర్ రిజర్వ్

28.జైనమతం ఆధారంగా ఏర్పాటు అయిన పార్కు ఏది?
1. కాసు బ్రహ్మానందరెడ్డి జాతీయ పార్కు
2. భాగ్యనగర్ నందనవనం జింకల పార్కు
3. మృగవని జాతీయ పార్కు
4. మహావీర్ హరిణ వనస్థలి పార్కు

29.పులుల గణనను ఎన్ని సం.లకు ఒకసారి లెక్కిస్తారు?
1. 5 సం.లకు 2. 4 సం.లకు
3. 10 సం.లకు 4. 2 సం.లకు

30.పులులు అధికంగా ఉన్న పార్కు ఏది?
1. అమ్రాబాద్ 2. కవ్వాల్
3. శ్రీశైలం 4. నాగార్జున సాగర్

జవాబులు : 1)1, 2)2, 3)4, 4)3, 5)1, 6)4, 7)2, 8)4, 9)3, 10)1, 11)2, 12)1, 13)4, 14)3, 15)2, 16)1, 17)4, 18)3, 19)1, 20)2, 21)4, 22)1, 23)3, 24)4, 25)2, 26)1, 27)3, 28)4, 29)2, 30)1

పాదం సుధాకర్
ఫ్యాకల్టీ, హైదరాబాద్.

ఎకానమి

APPSC, TSPSC గ్రూప్-1, 2 JL, DL

(గత వారం తరువాయి...)

3. భారత పారిశ్రామిక, పరపతి పెట్టుబడి కార్పొరేషన్ లిమిటెడ్ (ఇండస్ట్రియల్ క్రెడిట్ & ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా - ఐసిఐసిఐ) విధులు :

1. ప్రయివేటు రంగంలోని చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు 15 సంవత్సరాల కాలపరిమితితో కూడిన మధ్యకాలిక, దీర్ఘకాలిక ఋణాలను అందిస్తుంది.
2. పారిశ్రామిక సంస్థలు సేకరించే ఋణాలకు డిబెంచర్లకు హామీదారుగా ఉండడం
3. దేశీయ, విదేశీ కరెన్సీలో ఋణాలు ఏర్పాటు
4. పారిశ్రామిక సంస్థల యాజమాన్య నిర్వహణకు, సాంకేతిక విషయాల్లో సలహాలు ఇస్తుంది.
5. ఎగుమతులు పెంచుకోవడానికి పారిశ్రామిక విస్తరణకు తోడ్పడడం, పరిశ్రమల ఈక్విటీ మూలధనం, డిబెంచర్లలో పెట్టుబడులు పెట్టడం చేస్తుంది.
6. కంప్యూటరీకరణ, ఆధునికీకరణ, విద్యుత్తు ఆదాకు అవసరమైన యంత్రాల విషయంలో లీజింగ్ కార్యకలాపాలను చేపడుతుంది.
7. కాలుష్య నివారణకు తోడ్పాటు అందించడం ముఖ్యమైన విధులు.

4. స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (యస్ఐడిబిఐ) :

- 1988లో పార్లమెంటరీ చట్టం ద్వారా ఐడిబిఐకి అనుబంధ సంస్థగా యస్ఐడిబిఐ స్థాపించబడింది. ఇది ఏప్రిల్ 2, 1990 నుండి అమలులోకి వచ్చింది. ఇది మైక్రో, స్మాల్ & మీడియం ఎంటర్ ప్రైజ్ (ఎమ్ఎస్ఎమ్ఇ) రంగానికి ప్రోత్సాహం, ఫైనాన్సింగ్ మరియు అభివృద్ధి కోసం ఏర్పడిన ప్రధాన ఆర్థిక సంస్థగా పనిచేస్తుంది.
- యస్ఐడిబిఐ యొక్క ప్రధాన కార్యాలయం లక్నో. ఇది 5 ప్రాంతీయ కార్యాలయాల్లో 21 శాఖలతో పనిచేస్తుంది.

విధులు :

1. చిన్నతరహా పరిశ్రమలకు, ఋణాలు అందించే విత్త సంస్థలకు పునర్విత్త సౌకర్యం అందిస్తుంది.
2. చిన్న పరిశ్రమలు తయారుచేసిన యంత్రాలను అమ్మిన, కొనుగోలు బిల్లులను డిస్కౌంట్, రీ డిస్కౌంట్ చేస్తుంది.
3. ఇది సింగిల్ విండో క్రింద దేశీ, విదేశీ కరెన్సీలలో ఋణాలను అందిస్తుంది.
4. ఉపాధి కల్పనా పరిశ్రమలను ప్రోత్సహించడం, వాటి ఆధునికీకరణ, చిన్న పరిశ్రమల ఉత్పత్తులను ప్రోత్సహించడం.
5. చిన్న పరిశ్రమలకు లీజింగ్, వాయిదా, కొనుగోలు పద్ధతిలో, జాతీయ చిన్న పరిశ్రమల సంస్థకు అవసరమైన విత్త సహాయం అందిస్తుంది.
6. ఇది ఉపాధి అవకాశాలను సృష్టించడం కోసం ప్రత్యేకంగా సెమీ -అర్బన్ ప్రాంతాలలో ఉపాధి ఆధారిత పరిశ్రమలను ప్రోత్సహిస్తుంది.
7. ఇది వాణిజ్య బ్యాంకుల సహకారంతో చిన్నతరహా పరిశ్రమలకు వర్కింగ్ క్యాపిటల్ కోసం సకాలంలో క్రెడిట్ ప్రవాహాన్ని అలాగే టర్మ్ లోన్‌లను కూడా అనుమతిస్తుంది.
8. ఇది రాష్ట్రస్థాయి వెంచర్ ఫండ్‌లను కూడా ప్రోత్సహిస్తుంది.
9. దేశీయ మరియు అంతర్జాతీయ మార్కెట్లలో చిన్న పరిశ్రమల ఉత్పత్తుల కోసం మార్కెటింగ్ ఛానెల్‌లను విస్తరించడంలో కూడా సహాయపడుతుంది.

5. భారత పారిశ్రామిక పెట్టుబడి బ్యాంక్ లిమిటెడ్ (ఇండస్ట్రియల్ ఇన్‌వెస్ట్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా - ఐఐబిఐ) :

- అనారోగ్య పారిశ్రామిక సంస్థల పునరావాసం కోసం 1971లో ఇండస్ట్రియల్ రీకన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్‌ను స్థాపించారు. 1985లో ఇండస్ట్రియల్ రీకన్‌స్ట్రక్షన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఐఆర్‌బిఐ) గా పునర్నిర్మించబడింది. దీనిని 1997 లో ఐఐబిఐఎల్‌గా పునర్నిర్మించారు. దీని కేంద్ర కార్యాలయం కోల్‌కత్తాలో ఉంది. ఐడిబిఐ, ఐసిఐసిఐ లాగా ఇది ఒక స్వతంత్ర విత్త సంస్థ.

విధులు :

1. పరిశ్రమలు తమ మెరుగైన కార్యకలాపాల కోసం వివిధ రకాల పరికరాలను కొనుగోలు చేయడంలో ఋణ సహాయం చేస్తుంది.
2. ప్రాజెక్టు ఫైనాన్స్ కోసం టర్మ్ లోన్ సహాయం అందించడం అనేది ఐఐబిఐ లక్ష్యాలలో ప్రధానమైనది.

6. రాష్ట్ర ఆర్థిక సహాయసంస్థలు (స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ - యస్ఎఫ్‌సి) :

- మొదటి రాష్ట్ర ఆర్థిక సంస్థ 1953లో పంజాబ్‌లో స్థాపించబడినది. ప్రస్తుతం దేశంలో 18 యస్ఎఫ్‌సిలు పనిచేస్తున్నాయి. చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు దీర్ఘకాలిక ఋణాలను అందించడం వీటి ప్రధాన విధి.

విధులు :

1. చిన్న, మధ్యతరహా సంస్థలకు పెట్టుబడి సమకూర్చడం

పారిశ్రామిక రంగం

2. పారిశ్రామిక సంస్థలు తీసుకున్న 20 సంవత్సరాల లోపు కాలపరిమితి రుణాలకు హామీగా ఉండడం.
3. పారిశ్రామిక సంస్థలు జారీచేసే వాటాలు, బాండ్లు, డిబెంచర్లకు పూచీకత్తుగా ఉంటుంది.
4. సంతులిత ప్రాంతీయాభివృద్ధికి తోడ్పాటు అందించడం.
5. పారిశ్రామిక సంస్థల డిబెంచర్లను కొనుగోలు చేయడం మొదలైన ముఖ్యమైన విధులు.

7. స్టేట్స్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (యస్ఐడిసి)

- యస్ఐడిసిల పూర్తి రూపం రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి కార్పొరేషన్లు. ఇది కంపెనీల చట్టం 1956 ప్రకారం 1995లో స్థాపించబడినది. యస్ఐడిసిలు వివిధ రాష్ట్రాలలో పారిశ్రామికీకరణను వేగవంతం చేయడంలో సాధనంగా పనిచేస్తాయి. దేశంలో ప్రస్తుతం 28 రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి కార్పొరేషన్లు ఉన్నాయి.
- కౌన్సిల్ ఆఫ్ స్టేట్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ & ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అనేది 1976లో స్థాపించబడిన జాతీయ సమాఖ్య. ఇది వివిధ స్టేట్ ఫైనాన్సియల్ కార్పొరేషన్‌లు (యస్ఎఫ్‌సిలు), స్టేట్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లు (యస్ఐడిసిలు) మరియు స్టేట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్‌లను పర్యవేక్షిస్తుంది మరియు నిర్వహిస్తుంది.
- 1999 నాటికి ఇది 56 రాష్ట్రస్థాయి సంస్థలను కలిగి ఉంది. ఈ 56 సంస్థలు 18 యస్ఎఫ్‌సిలు, 28 యస్ఐడిసిలు మరియు 10 స్టేట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లతో రూపొందించబడ్డాయి.
- యస్ఐడిసిలు చిన్న మరియు మధ్యతరహా వ్యాపారాలకు అభివృద్ధి, నిధులు మరియు ప్రమోషన్ రూపంలో సహాయం చేసే సంస్థల సమితి. యస్ఐడిసిలు దేశీయ మార్కెట్ మరియు అంతర్జాతీయ మార్కెట్ నుండి అరుదైన ముడిపదార్థాలను సేకరించి, అవసరమైన చిన్నతరహా పరిశ్రమలకు వారి అవసరాలకు అనుగుణంగా అందుబాటులో ఉంచుతాయి.
- వివిధ పారిశ్రామిక యూనిట్లకు సమర్థవంతమైన మార్కెటింగ్ సహాయం అందించడానికి యస్ఐడిసిలు వివిధ పథకాలను తీసుకుంటాయి. రాష్ట్ర ప్రభుత్వ శాఖలు జరిపే టెండర్లలో ఇవి పాల్గొంటాయి.
- ఇవి వివిధ పారిశ్రామిక యూనిట్ల వర్కింగ్ క్యాపిటల్ సమస్యలను పరిష్కరించడంలో సహాయపడతాయి.

8. లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసి) :

- లైఫ్ ఇన్సూరెన్స్ దాని ఆధునిక రూపంలో 1818 సంవత్సరంలో ఇంగ్లాండ్ నుండి భారతదేశానికి వచ్చింది. కలకత్తాలో యూరోపియన్లు ప్రారంభించిన ఓరియంటల్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ భారతీయ గడ్డపై స్థాపించిన మొదటి జీవిత బీమా సంస్థ. బాంబే మ్యూచువల్ లైఫ్ అస్యూరెన్స్ సొసైటీ 1870లో మొదటి భారతీయ జీవిత బీమా సంస్థ యొక్క ఆవిర్భావాన్ని ప్రకటించింది.
- భారత పార్లమెంట్ 1956జూన్ 19న లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ చట్టాన్ని ఆమోదించింది. మరియు లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా 1 సెప్టెంబరు, 1956న రూపొందించబడినది. జీవిత బీమాకు మరింత విస్తృతంగా, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు విస్తరించే లక్ష్యంతో ఏర్పాటు చేయడమైనది. కేంద్ర కార్యాలయం ముంబయిలో ఉంది.
- ఎల్ఐసిపై సంస్కరణలను చేపట్టడానికి 1993లో మల్హోత్రా కమిటీని నియమించారు. ఇది తన నివేదికను 1994లో సమర్పించింది. ఈ కమిటీ బీమా రంగంలోకి ప్రయివేటు కంపెనీలను అనుమతించాలని, బీమా రంగంలోని ఏకస్వామ్యాన్ని నిరోధించాలనీ సూచించింది. ఫలితంగా ప్రభుత్వం ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ & డెవలప్‌మెంట్ అథారిటీని ఏర్పాటు చేసారు. 74% వరకూ విదేశీ పెట్టుబడులను బీమా రంగంలోకి అనుమతిస్తారు.

9. సాధారణ బీమా సంస్థ (జనరల్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ - జిఐసి) :

- జిఐసి జాతీయ చట్టం 1972 ప్రకారం, జిఐసిని 1973లో జాతీయం చేసారు. భారతదేశంలో సాధారణ బీమాను నాన్-లైఫ్ ఇన్సూరెన్స్ అని కూడా అంటారు.
- జాతీయీకరణ ద్వారా భారతప్రభుత్వం 55 భారతీయ బీమా కంపెనీల వాటాలను మరియు సాధారణ బీమా వ్యాపారాన్ని కొనసాగిస్తున్న 52 బీమా సంస్థల వాటాలను స్వాధీనం చేసుకుంది. అనగా 1973లో జిఐసిని జాతీయం చేసేనాటికి మొత్తం 107 సాధారణ బీమా సంస్థలున్నాయి. వీటిని నాలుగు గ్రూపులుగా విభజించారు. అవి
  1. నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్
  2. న్యూ ఇండియా ఎస్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్
  3. ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్
  4. యునైటెడ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్

జిఐసి లక్ష్యాలు :

1. బీమా వ్యాపారాన్ని నిర్వహించటానికి అనుబంధ సంస్థలకు సహాయం చేయడం మరియు ప్రోత్సహించడం
2. జిఐసి అనుబంధ సంస్థల పెట్టుబడి వ్యూహాలను ఉత్పాదకంలో మరియు సమర్థవంతంగా నిర్వహించడంలో వారికి సహాయపడడం.
3. అగ్నిప్రమాదం, దొంగతనం, రోడ్డు ప్రమాదాలు, పంటల నష్టాలకు బీమా సదుపాయాన్ని అందించడం.

10. యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా (యుటిఐ) :

- పారిశ్రామిక ఫలాలను దేశప్రజలకు అందించే ఉద్దేశ్యంతో 1964లో యూటిఐని మ్యూచ్యువల్ ఫండ్‌గా ఏర్పాటు చేసారు.
- యుటిఐ విడుదల చేసిన స్కీములలో అత్యంత ప్రజాదరణ పొందినవి రాజ్యలక్ష్మి, ఇండియా ఫండ్, ఇండియా గ్రోత్ ఫండ్ మరియు యుస్-64. 2001లో యుస్-64 ద్వారా సేకరించిన నిధుల వినియోగం వివాదాస్పదం కావడంతో ఈ నిధుల సంక్షోభాన్ని అధ్యయనం చేయడానికి దీపక్ ఫరేక్ కమిటీని నియమించారు.
- మాలేగావ్ కమిటీ సిఫార్సుల మేరకు 2003 జనవరిలో యుటిఐని యుటిఐ-1, యుటిఐ-2గా విభజించారు. ప్రస్తుతం దేశంలో యుటిఐ అతి పెద్ద మూచ్యువల్ ఫండ్‌గా చెలామణి అవుతోంది.

11. ఎక్సిమ్ బ్యాంక్ :

- ఎగుమతి-దిగుమతి బ్యాంక్ ఆఫ్ ఇండియాను సాధారణంగా ఎక్సిమ్ బ్యాంక్ అని పిలుస్తారు. ఇది 1982లో భారత ప్రభుత్వంచే స్థాపించబడిన ఆర్థిక సంస్థ. ఎగుమతిదారులు మరియు దిగుమతిదారులకు ఆర్థిక సహాయం అందించడం ద్వారా భారతదేశ అంతర్జాతీయ వాణిజ్యాన్ని ప్రోత్సహించడం, ఆర్థిక సహాయం చేయడం సులభతరం చేయడం ఈ బ్యాంకు ప్రాథమిక విధి.

ప్రాక్టీస్ బిట్స్ :

1. మైక్రోఫైనాన్స్ రంగంలో (ఎన్‌బిఎఫ్‌సి-ఎమ్ఎఫ్ఐ) పనిచేస్తున్న ఎన్‌బిఎఫ్‌సిఎస్ కోసం ప్రత్యేక కేటగిరిని ఏ కమిటీ సిఫార్సుల ఆధారంగా రూపొందించారు.

ఎ. మాలేగాం కమిటీ బి. నరసింహన్ కమిటి
సి. పికె మొహంతి కమిటి
డి. దీపక్ పరేఖ్ కమిటీ జవాబు : ఎ

వివరణ : మైక్రోఫైనాన్స్ రంగంలో పనిచేస్తున్న ఎన్‌బిఎఫ్‌సిల కోసం ప్రత్యేక కేటగిరిని సృష్టించడం అనేది మాలేగాం కమిటీ సిఫార్సుల ఆధారంగా జరిగింది.

- మైక్రోఫైనాన్స్ రంగాన్ని సమీక్షించడానికి, దాని అభివృద్ధికి, ఆర్‌బిఐ, 2010లో మాలేగామ్ కమిటీని ఏర్పాటు చేసింది.

నరసింహన్ కమిటి :

- భారత్‌లోని ఆర్థిక వ్యవస్థను సమీక్షించడానికి మరియు దాని సంస్కరణలకు సూచనలు చేయడానికి 1991లో ఆర్‌బిఐచే నరసింహన్ కమిటీని ఏర్పాటు చేయడమైనది.
- రెండు అంచెల బ్యాంకింగ్ వ్యవస్థను రూపొందించడం, ఆస్తుల పునర్నిర్మాణ సంస్థలను ఏర్పాటు చేయడం, బ్యాంకింగ్ రంగాన్ని సరళీకృతం చేయాలని ఈ కమిటీ సూచించింది.

పి.కె. మొహంతి కమిటీ :

- ఎన్‌బిఎఫ్‌సి రంగాన్ని సమీక్షించి, దాని స్థిరత్వం మరియు అభివృద్ధిని పెంచడానికి 2013లో ఆర్‌బిఐచే ఈ కమిటీ ఏర్పాటు చేయబడింది. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఫైనాన్స్, రిస్క్ మేనేజ్‌మెంట్, పర్యవేక్షణ పద్ధతులను బలోపేతం చేయటం కోసం నూతన కేటగిరి ఎన్‌బిఎఫ్‌సిలను రూపొందించాలని ఈ కమిటీ సూచించింది.

దీపక్ పరేఖ్ కమిటీ :

- ఈ కమిటీ ఆర్‌బిఏచే 2018లో నియమించబడింది. ఎమ్ఎస్ఎమ్ఇ రంగాన్ని బలోపేతం చేయడం కోసం, ఋణ దరఖాస్తు ప్రక్రియను సరళీకృతం చేయడం, క్రెడిట్ గ్యారెంటీ పథకాలను మెరుగుపర చడం కోసం ఈ కమిటీ సిఫార్సు చేసింది.

ఎం.అన్నారెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ
హనుమకొండ.

అంతర్జాతీయం

ఏప్రిల్ 8 - 14

- సిరియా రాజధాని డమాస్కస్‌లోని ఇరాన్ రాయబార కార్యాలయంపై జరిపిన దాడిలో ఇరాన్ రెవల్యూషరీ గార్డ్స్‌కు చెందిన జనరల్‌తోపాటు ఆరుగురు ఉన్నతాధికారులు మర ణించారు. దీనికి ఇజ్రాయెల్ కారణమని ఆరోపించిన ఇరాన్ దాడికి ప్రతీకారం తీర్చుకుంటామని హెచ్చ రించింది.
- సిరియాలోని రాయబార కార్యాలయంపై దాడి ఘటన తర్వాత ఇరాన్ ఇజ్రాయెల్‌పై ఆపరేషన్ ట్రూ ప్రామిస్ పేరుతో 200కుపైగా కిల్లర్ డ్రోన్లు, బాలిస్టిక్ మిస్సైళ్లు, క్రూయిజ్ క్షిపణులతో దాడి చేసింది. వీటి లో కొన్నింటిని మధ్యప్రాచ్యంలోని అమెరికా దళాలు మధ్యలోనే కూల్చివేయగా మరికొన్నింటిని సిరియా, జోర్డాన్ గగనతలం మీదుగా ఇజ్రాయెల్ నేలమట్టం చేసింది.
- ఇజ్రాయెల్‌పై దాడిని ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ ఖండించారు .ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఇజ్రాయెల్, జోర్డాన్, లెబనాన్, ఇరాక్ తమ గగనతలాలను మూసివే శాయి.
- కెనడా ఎన్నికల్లో భారత్ జోక్యం చేసుకోలేదని, ప్రధాని జస్టిన్ ట్రూడో విజయంలో ఆ దేశ పాత్ర ఏమీ లేదని కెనడా విచారణాధికారులు వెల్లడించారు.
- పూల మొక్కలు 1.70 కోట్ల సంవత్సరాల నుంచి 12.5 కోట్ల సంవత్సరాల పూర్వం డైనోసార్ల(రాక్షస బల్లులు)తోపాటు పరిణామం చెందినట్లు తాజా అంతర్జాతీయ అధ్యయనం వెల్లడించింది. డైనోసార్లు అంతరించినప్పటికీ పూల మొక్కలు నేటికీ నిలిచి ఉన్నాయని తెలిపింది. అందువల్ల భూమిపై జీవుల పరిణామం గురించి తెలుసుకోవడానికి పువ్వుల సృష్టికి సంబంధించిన అధ్యయనాలు ఉపయోగ పడతాయని చెప్పింది.
- మొబైల్ కమ్యునికేషన్స్ వ్యవస్థలో 'శాటిలైట్' కనెక్టివిటీని సాధించటంలో చైనా శాస్త్రవేత్తలు విజయం సాధించారు. ఈ టెక్నాలజీతో సెల్ టవర్లు లేకుండానే ఫోన్లలో మాట్లాడుకోవచ్చు. చైనా రోదసిలోకి పంపిన 'టియాన్‌టాంగ్-1' సిరీస్ ఉపగ్రహ సాంకేతికతో ఆసియా-పసిఫిక్ ప్రాంత మంతా మొబైల్ శాటిలైట్ కనెక్టివిటీ సాధ్యమైంది.
- ప్రపంచంలో శాటిలైట్ కనెక్టివిటీని సపోర్ట్ చేసే స్మార్ట్‌ఫోన్లను తీసుకొచ్చిన మొదటి కంపెనీగా హువాయి ఇప్పటికే గుర్తింపు పొందింది. తాజాగా ఈ జాబితాలో షావోమీ, హానర్, ఒప్పో స్మార్ట్‌ఫోన్ కంపెనీలు చేరాయి. భూకంపాలు, తుఫాన్లు వంటి ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు 'శాటిలైట్ కనెక్టివిటీ' కీలకపాత్ర పోషిస్తుంది.
- పాకిస్థాన్‌లో అఫ్ఘానిస్థాన్ సరిహద్దుల్లోని ఖైబర్ పఖ్తున్‌క్వా ప్రావిన్స్‌లోని లాండి కోటల్ బజార్ పట్టణంలో పురాతన హిందు ఆలయం కూల్చివే శారు. దేశ విభజన సమయంలో అక్కడనున్న హిందువు లంతా భారత్‌కు వలస వెళ్లడంతో 1947 లోనే అది మూతపడింది. ప్రస్తుతం ఈ ప్రాంతంలో వాణిజ్య సముదాయం నిర్మించేందుకు ఆలయాన్ని కూల్చివేశారు.
- గత కొన్ని రోజులుగా వేగంగా కరుగుతున్న మంచు యూరప్‌లోని నదుల్లో కొన్నింటిని ముంచెత్తింది దీంతో ఉరల్ పర్వతాల్లో రికార్డు స్థాయిలో నీటి స్థాయిలు పెరిగాయి. ఫలితంగా రష్యాను ఆకస్మిక వరదలు ముంచెత్తాయి. నివాస ప్రాంతాల్లోకి నీరు రావటంతో ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్తున్నారు.
- మల్టీ బిలియన్ డాలర్ల మోసం కేసులో వియత్నాం రియల్ ఎస్టేట్ టైకూన్, బిలియనీర్ త్రువాంగ్ మిలాన్‌కు ఆ దేశ కోర్టు మరణశిక్ష విధించింది.
- 2022లో అత్యధిక హెపటైటిస్ (కాలేయ వాపు) కేసులు నమోదైన దేశాల జాబితాలో చైనా మొదటి స్థానంలో ఉండగా, భారత్ రెండో స్థానంలో ఉన్నది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) విడుదల చేసిన నివేదికలో ఈ విషయం వెల్లడించింది. హెపటై టిస్ వల్ల ప్రపంచవ్యాప్తంగా ప్రతి రోజూ 3,500 మంది చనిపోతున్నారని డబ్ల్యూహెచ్‌వో నివేదికలో వెల్లడించింది. ఏటా 13 లక్షల మంది మృత్యువాత పడుతున్నారని, ఇందులో 83 శాతం హెపటైటిస్ బీ కారణంగా సంభవిస్తుండగా, 17 శాతం మరణాలకు హెపటైటిస్ సీ కారణమని వివరించింది. 2022లో హెపటైటిస్ కేసులు చైనాలో 8.3 కోట్లు, భారత్ లో 3.5 కోట్లు నమోదయ్యాయి. హెపటైటిస్‌బీ కేసులు ప్రపంచవ్యాప్తంగా 25.4 కోట్లు, భారత్‌లో 2.98 కోట్లు, హెపటైటిస్ సీ కేసులు ప్రపంచ వ్యాప్తంగా 5 కోట్లు, భారత్‌లో 55 లక్షలు నమోదయ్యాయి. హెప టైటిస్ కారణంగా ప్రపంచంలో 2019లో 11 లక్ష లు, 2022లో13 లక్షల మరణాలు సంభవించాయి.
- పెరూకు చెందిన 124 ఏళ్ల మార్సిలోనా అబద్ ప్రపంచంలోనే అత్యధిక వయసున్న వ్యక్తిగా రికార్డు సృష్టించారు.
- బ్రిటన్‌కు చెందిన ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్త, నోబెల్ అవార్డు గ్రహీత పీటర్ హిగ్స్(94) కన్నుమూశారు.
- జపొరిజ్జియా న్యూక్లియర్ పవర్ ప్లాంట్‌పై డ్రోన్ దాడిపట్ల ఐక్యరాజ్యసమితి ఆందోళన వ్యక్తం చేసింది.
- ఏటీపీ టూర్స్ ర్యాంకింగ్స్‌లో వరల్డ్ నెంబర్ వన్ ర్యాంకు సాధించిన అత్యంత పెద్ద వయస్కుడిగా జొకోవిచ్ నిలిచాడు.

విశ్వ రోదసి

భారతీయం

ఏప్రిల్ 8 - 14

- ఎన్నికల కమిషన్‌కు (ఈసీ) అందజేసిన ఎలక్టోరల్ బాండ్ల వివరాలను సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) కింద ఇచ్చేందుకు ఎస్బీఐ నిరాకరించింది.
- కోర్టు ధిక్కారణపై క్షమాపణలు చెబుతూ పతంజలి ఆయుర్వేద సంస్థ వ్యవస్థాపకులు బాలకృష్ణ, రాందేవ్ బాబా దాఖలు చేసిన అఫిడవిట్లను సుప్రీంకోర్టు తిరస్కరించింది.
- చిప్కో సర్వోదయ ఉద్యమాల నేత, సామాజిక కార్యకర్త మురారి లాల్ (91) రుషికేశ్‌లోని ఎయిమ్స్ ఆస్పత్రిలో శ్వాస సంబంధిత అనారోగ్యానికి చికిత్స పొందుతూ కన్నుమూశారు. చిప్కో ఉద్యమానికి నాంది ఐన దశోలీ గ్రామ స్వరాజ్య మండల్‌కు మురారీలాల్ అధ్యక్షుడిగా పనిచేశారు. ఆయన తన గ్రామంలోని బంజరు భూములను సస్యశ్యామలంగా మార్చడంతోపాటు సహజ వనరుల సంరక్షణ, వినియోగానికి సంబంధించి వినూత్న విధానాలను రూపొందించారు.
- ప్రముఖ బాక్సర్ మేరీకోమ్ పారిస్ ఒలింపిక్స్ బృందానికి చీఫ్ డీ మిషన్‌గా ఉన్నారు. అయితే వ్యక్తిగత కారణాలతో ఆ పోస్టు నుంచి వైదొలగుతునట్లు ఆమె చెప్పారు.
- భారత్, చైనా దేశాల మధ్య స్థిరమైన, శాంతియుత సంబంధాలు ఏర్పడాలని, భారత్, చైనా మధ్య సత్సంబంధాలు ఇరు దేశాలకేగాక, ప్రపంచ శాంతికి కూడా అవసరమని ప్రధాని మోదీ అన్నారు.
- భారత్‌లోని 2 లక్షల మందికిపైగా ఖాతాదారుల అకౌంట్లను 'ఎక్స్ కార్ప్' బ్లాక్ చేసింది.
- సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) రాజీవ్ కుమార్‌కు కేంద్ర ప్రభుత్వం జెడ్ క్యాటగిరీ వీఐపీ భద్రత కల్పించింది.
- భారత సైన్యం దేశీయంగా అభివృద్ధి చేసిన 'మ్యాన్ పోర్టబుల్ యాంటీ ట్యాంక్ గైడెడ్ మిస్సైల్ సిస్టమ్'ను విజయవంతంగా పరీక్షించింది. రాజస్థాన్‌లో యాంటీ ట్యాంక్ క్షిపణి వ్యవస్థని నిర్వహించారు. మేక్ ఇన్‌ఇండియాలో భాగం గా దేశంలో తయారైన ఈ క్షిపణి వ్యవస్థను ఎక్కడికైనా తీసుకువెళ్లే అవకాశం ఉన్నది. దీంతో సైన్యంలోకి యాంటీ ట్యాంక్ క్షిపణి వ్యవస్థను చేర్చడానికి మార్గం సుగమమైంది. డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ ఈ వెపన్ సిస్టమ్‌ను రూపొందించింది. ఇందులో ఎంపీ ఏటీజీఎం, లాంచర్, టార్గెట్ అక్విజిషన్ ఎక్విప్మెంట్, ఫైర్ కంట్రోల్ యూనిట్ ఉంటాయి.

- యాంటీ ట్యాంక్ క్షిపణి వ్యవస్థను విజయవంతంగా పరీక్షించినందుకు డీఆర్డీవో, భారత సైన్యాన్ని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ ప్రశంసించారు.
- ఇరాన్ ఆర్మీ స్వాధీనం చేసుకున్న ఇజ్రాయెల్ కంపెనీ కార్గో షిప్‌లో 17మంది భారతీయ సిబ్బంది ఉన్నారు.
- భారత్, పాకిస్థాన్, చైనా సరిహద్దుల్లో ఉన్న అత్యంత కీలకమైన హిమ ప్రాంతం సియాచిన్‌లో ఆపరేషన్ మేఘదూత్ చేపట్టి 40 ఏళ్లు పూర్తి అయ్యింది. పాక్ ఆక్రమణ నుంచీ కీలకమైన సియాచిన్‌ను సొంతం చేసుకునేందుకు 1984, ఏప్రిల్ 13వ తేదీన ఆపరేషన్ మేఘదూత్ పేరుతో ఇండియన్ ఆర్మీ చేసిన సైనిక చర్య ఫలితంగా భారత దళాలకు సియాచెన్ గ్లేసియర్ ప్రాంతం మొత్తంపై నియంత్రణ చేకూరింది.
- ప్రపంచంలోని బిజినెస్ మేనేజ్‌మెంట్ స్టడీస్ అత్యుత్తమ విద్యాసంస్థల్లో ఐఐఎం-అహ్మదాబాద్ టాప్-25లో నిలిచింది. ఐఐఎం-బెంగళూరు, ఐఐఎం-కలకత్తా టాప్-50లో చోటు సాధించాయి.
- పాకిస్థాన్ జైల్లో భారతీయుడు సరబ్‌జిత్ సింగ్‌ని హత్య చేసిన అమిర్ సర్ఫరజ్ తంబా హత్యకు గురైయ్యాడు.
- అమర్‌నాథ్ యాత్ర ఈ ఏడాది జూన్ 29 నుంచి ప్రారంభమై ఆగస్టు 19తో యాత్ర ముగుస్తుందని అమర్‌నాథ్ బోర్డు తెలిపింది. అమర్‌నాథ్ యాత్ర కోసం ఈనెల 15 నుంచి అడ్వాన్స్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.
- సరిహద్దు ఉగ్రవాదాన్ని మట్టుపెట్టేందుకు భారత్ కట్టుబడి ఉందని కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ అన్నారు. ఉగ్రవాదాన్ని భారత్ ఎట్టిపరిస్థితుల్లోనూ సహించేది లేదని స్పష్టం చేశారు.
- కర్ణాటకలో సంచలనం కలిగించిన రామేశ్వరం కేఫ్ బాంబు పేలుళ్ల కేసులో సూత్రధారి సహా ఇద్దరు ప్రధాన నిందితులను ఎన్ఐఏ అధికారులు అరెస్టు చేశారు.
- భారత్‌లో బ్రిటీష్ హైకమిషనర్‌గా లిండి కామెరాన్ నియమితులయ్యారు.
- ప్రపంచ భవిష్యత్తును నిర్దేశించడంలో భారత్ కీలక పాత్ర పోషిస్తోందని భారత్‌లో అమెరికా రాయబారి ఎరిక్ గార్సెట్టి అన్నారు. న్యూఢిల్లీలో జరిగిన ఓ సదస్సులో పాల్గొన్న గార్సెటి భవిష్యత్తును చూడాలని అనుకునే వారు భారతదేశానికి రావాలని పేర్కొంటూ భారతదేశం సాధించిన పురోగతి, అంతర్జాతీయంగా భారత పాత్రను కొనియాడారు.

రాష్ట్రీయం

- విజయవాడలో జన్మించి, అమెరికాలో నివాసముం టున్న గోపీచంద్ తోటకూర(30) మొట్టమొదటి సారిగా వ్యక్తి అంతరిక్షానికి వెళ్లనున్న తెలుగు వ్యక్తిగా రికార్డు సృష్టించాడు. ఎన్ఎస్-25 మిషన్ పేరుతో చేపట్టనున్న అంతరిక్ష యాత్రకు బ్లూ ఆరిజిన్ సంస్థ ఎంపిక చేసిన ఆరుగురిలో గోపీచంద్ తోటకూర ఒకరు. అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్‌కు చెందిన ప్రైవేటు అంతరిక్ష సంస్థ బ్లూ ఆరిజిన్. విజయవాడలో జన్మించిన గోపీచంద్ అమెరికాలో ఆరోనాటికల్ సైన్స్‌లో బ్యాచిలర్ డిగ్రీ పూర్తి చేశారు. తర్వాత ఆయన కమర్షియల్ జెట్ పైలట్‌గా పని చేశారు.

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ మేమంతా సిద్ధం బస్సు యాత్రలో విజయవాడలోని సింగ్‌నగర్ ప్రాంతంలో దుండగులు రాయితో దాడిచేశారు. దీంతో ఆయన ఎడమ కంటి పైభాగంలో గాయమైంది. జగన్‌తోపాటు ఆయన పక్కనే ఉన్న ఎమ్మెల్యే వెల్లంపల్లి సైతం గాయపడ్డారు. వెంటనే బస్సులోని వైద్య సిబ్బంది జగన్‌కు ప్రథమ చికిత్స చేయగా తరువాత విజయవాడలోని జీజీహెచ్‌లో మెరుగైన చికిత్స అందించారు.
- ప్రజాశాంతి పార్టీకి ఎన్నికల కమిషన్ కుండ గుర్తు కేటాయించింది. ఇన్నాళ్లు ఆ పార్టీకి హెలికాప్టర్ గుర్తు ఉండేది.
- జులైలో హైదరాబాద్ వేదికగా కృత్రిమ మేధ సదస్సు నిర్వహిస్తారు.
- పంటలకు నష్టం చేసే మిడతల రాకను ముందుగానే పసిగట్టే ప్రత్యేకమైన పరికరాన్ని వ్యవసాయ పరిశోధన సంస్థ ఇక్రిశాట్ అభివృద్ధి చేసింది.
- తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వయోజనుల్లో అక్షరాస్య తను పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం కొత్త పథకం న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రాం (ఎన్ఐఎల్‌పీ)ను ప్రారంభిస్తోంది.
- తెలుగమ్మాయి, ఇండియన్ అమెరికన్ నటి అవంతిక వందనపు ప్రతిష్ఠాత్మక హార్వర్డ్ యూనివర్సిటీ దక్షిణాసియా పర్సన్ ఆఫ్ ది ఇయర్‌గా ఎంపిక అయ్యారు.
- చంద్రయాన్-3 మిషన్‌ను విజవంతం చేసిన భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) సైంటిస్టుల బృందం ప్రతిష్ఠాత్మక జాన్ ఎల్ జాక్ స్విగర్ట్ జూనియర్ పురస్కారాన్ని అందుకుంది.
- షిల్లాంగ్ లో జరిగిన జాతీయ సెయిలింగ్ టోర్నీలో తెలంగాణకు 9 పతకాలు లభించాయి.
- గ్వాలియర్ వేదికగా జరిగిన 51వ జాతీయ సీనియర్ క్యారమ్స్ చాంపియన్‌షిప్‌లో తెలంగాణకు చెందిన శ్రీనివాస్ టైటిల్ విజేతగా నిలిచాడు.

క్రీడలు

- భారత హాకీ జట్టు ఆస్ట్రేలియాతో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ 0-5తో వైట్‌వాష్ ఓటమి చెందింది.
- అండర్-23 ఏషియన్ రెజ్లింగ్ చాంపియన్‌షిప్‌లో మహిళల 68 కిలోల విభాగంలో రాధిక రజత పతకంసాధించింది.
- ఏసీసీ ప్రీమియర్ కప్ టీ20లో ఖతార్‌తో జరిగిన మ్యాచ్‌లో నేపాల్ హార్డ్‌హిట్టర్ దీపేంద్రసింగ్ ఐరీ ఖతార్ బౌలర్ కమ్రాన్ ఖాన్ బౌలింగ్‌లో ఆరు బంతుల్లో ఆరు సిక్స్‌లు కొట్టాడు. గతంలో ఈ ఘనత సాధించిన యువరాజ్‌సింగ్, కీరన్ పొలార్డ్ సరసన చేరాడు